RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ 5 ఆగస్ట్ 2025 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:55

## జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికను శాసనసభలో ప్రవేశపెడ్తాం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో న్యాయ విచారణ జరిపిన జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికను శాసనసభలో ప్రవేశపెట్టి అందరి అభిప్రాయాల మేరకు తదుపరి కార్యాచరణ ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను రాష్ట్ర మంత్రిమండలి యధాతథంగా ఆమోదించినట్టు తెలిపారు.

జస్టిస్ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికపై ముఖ్యమంత్రి అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రిమండలి సమావేశం సమగ్రంగా చర్చించింది. కమిషన్ రిపోర్ట్‌ను విశ్లేషించడానికి నియమించిన ఉన్నతస్థాయి కమిటీ అందజేసిన సంక్షిప్త నివేదికపై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రివర్గ సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

అనంతరం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో పాటు మొత్తం మంత్రివర్గ సహచరులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిమీడియా సమావేశంలో మాట్లాడారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికను మంత్రిమండలి ఆమోదించడమే కాకుండా రాబోయే రోజుల్లో దాన్ని శాసనసభ, శాసనమండలి ముందు పెట్టి స్వేచ్ఛగా అన్ని పక్షాల అభిప్రాయాలను తీసుకున్న తర్వాత తదుపరి నిర్ణయం ఉంటుందని స్పష్టం చేశారు.

"జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికలో చెప్పిన అన్ని అంశాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాకు సమగ్రంగా వివరించడం జరిగింది. జస్టిస్ ఘోష్ కమిషన్ మార్చి నెల 31 వ తేదీన 665 పేజీలతో కూడిన సుదీర్ఘమైన నివేదికను ప్రభుత్వానికి అందించింది. దానిపై ప్రభుత్వం నియమించిన ముగ్గురు అధికారులతో కూడిన కమిటీ సమగ్రంగా విశ్లేషించి సంక్షిప్తంగా ఒక నివేదిక అందించింది. మొత్తం నివేదికతో పాటు అధికారుల కమిటీ సంక్షిప్త నివేదికను మంత్రిమండలి ఆమోదించింది.

మేం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం ఆ ప్రాజెక్టుపై న్యాయ విచారణ కోసం అనుభవం కలిగిన న్యాయకోవిదుడు, సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలో స్వతంత్ర కమిషన్ నియమించాం. మాజీ సీఎం కే చంద్రశేఖర్ రావు, ఆనాటి నీటి పారుదల మంత్రి హరీష్ రావు , ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ తో పాటు ఐఏఎస్ అధికారులు, నిర్మాణ సంస్థలు, నిపుణులు, ఎంతో మంది నుంచి సమగ్రమైన సమాచారం సేకరించిన మీదట నివేదిక ప్రభుత్వానికి అందజేశారు.

2007-08 లో ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును చేపట్టగా, రాష్ట్ర విభజన అనంతరం అధికారంలోకి వచ్చిన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ ప్రాజెక్టు పేరు, స్థలం మార్చి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం చేపట్టారు.

2015-16 లో మొదలు పెట్టిన ప్రాజెక్టు 2018 లో పూర్తయినట్టు ప్రకటించారు. నిర్మించిన మూడేళ్లలోపు 2023 లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మేడిగడ్డ కూలిపోగా, అన్నారం, సుందిళ్ల పగుళ్లు రావడం, దానిపై ఆనాటి ప్రభుత్వ హయాంలోనే సాంకేతిక నిపుణులు, ఎన్డీఎస్ఏ ప్రతినిధి బృందం పూర్తి స్థాయి విచారణ చేపట్టి నివేదిక అందజేసింది.

ప్రాజెక్టు ఊరు, పేరు, అంచనాలు మార్చి అవినీతికి పాల్పడి అక్రమాల పునాదులపై వేసిన ప్రాజెక్టు కూలిపోయిందని జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికలో స్పష్టంగా పొందుపరిచారు. కమిషన్ విషయంలో ఎలాంటి రాజకీయ జోక్యం లేదు. పూర్తిగా స్వతంత్ర న్యాయ కమిషన్ ఇచ్చిన నివేదిక. రాజకీయ కక్షలకు తావు లేదు.." అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.

మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి తో, ఉప ముఖ్యమంత్రి నీటి పారుదల శాఖ మంత్రి (పవర్ పాయింట్ ప్రజెంటేషన్) వివరించిన కొన్ని అంశాలు:

ఈ మూడు బ్యారేజీల నిర్మాణం ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఏకైక నిర్ణయం.

తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పడం నిజం కాదు.

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణమే అవసరం లేదని అప్పట్లోనే నిపుణుల కమిటీ నివేదించగా, ఉద్దేశపూర్వకంగా ఆ నివేదికను తొక్కిపెట్టారు.

కాళేశ్వరం ప్రాజెక్టు ప్రణాళిక, లోపభూయిష్టమైన డిజైన్లు, లోపభూయిష్టమైన నిర్మాణం, ఆపరేషన్ – నిర్వహణ లోపం.

మాన్యువల్స్ లేవు. ఒప్పందాలు లేవు.

పూర్తయినట్టు చట్ట విరుద్ధమైన సర్టిఫికేట్ల జారీ.

బ్యాంకు గ్యారెంటీల విడుదల

సరైన ప్రణాళికలు లేకపోవడం, తప్పుడు అంచనాలు, చట్ట విరుద్ధమైన ఆమోదాల వంటి ప్రతి దశలోనూ అవకతవకలు.

బ్యారేజీల నిర్మాణంపై నోట్ ఫైల్ తప్ప మంత్రిమండలి ఆమోదం లేదు.

చట్ట విరుద్ధమైన కాంట్రాక్టులు, సవరించిన అంచనాలు.

సాంకేతిక పర్యవేక్షణ, ఆర్థిక క్రమశిక్షణ వైఫల్యం కారణంగా భారీగా ప్రజాధనం వృధా.

ప్రాజెక్టులో జరిగిన తప్పిదాలకు ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యక్షంగా, పరోక్షంగా బాధ్యులు.

కేసీఆర్ గారితో పాటు ఆనాటి నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కూడా బాధ్యులే.

ప్రాజెక్టు నిర్మాణంలో విచ్చలవిడి అవినీతి, ఆర్థిక పరమైన అవకతవకలు చోటుచేసుకున్నాయి.

అదనపు పనులన్నీ నామినేషన్ పద్ధతిలో కట్టబెట్టారు. భారీగా నిధుల దుర్వినియోగం జరిగింది.

కొందరు అధికారులూ ఇందుకు బాధ్యులే.

తప్పుడు సాక్ష్యాలు సమర్పించారు. బాధులైన వారందరిపై తగిన చర్యలు తీసుకోవాలి.



ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున్ కార్గే గంగారాం ఆసుపత్రికి చేరుకొని జెఎంఎం వ్యవస్థాపకుడు మరియు జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ షిబు సోరెన్ కు నివాళి అర్పించారు.

గురూజీ తన జీవితం మొత్తం గిరిజన న్యాయం, ప్రజా సేవకే అంకితం చేశారు. చరిత్ర ఆయనకి ఎప్పుడూ రుణపడి ఉంటుందని అన్నారు.

### పోరాట యోధుడు గురూజీ.....

## శిబు సోరెన్ మృతిపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సంతాపం

హైదరాబాద్: జార?ండ్ ప్రత్యేక రాష్ట్ర సాధనలోనూ... గిరిజన సమస్యల పరిష్కారంలోనూ మడమ తిప్పని పోరాటం చేసిన యోధుడు గురూజీ శిబు సోరెన్ అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కొనియాడారు. జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబుసోరెన్ మృతిపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. వడ్డీ వ్యాపారుల ఆగడాలు, మాదక ద్రవ్యాల వ్యతిరేక పోరులోనూ శిబు సోరెన్ తనదైన ముద్ర వేశారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.. చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు శిబుసోరెన్ ఎప్పుడూ మద్దతు తెలిపేవారని... తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి సైతం చివరి వరకు ఆయన మద్దతుదారుగా నిలిచిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఆదివాసీ సమాజానికి గురూజీ చేసిన సేవలు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతాయని సీఎం తెలిపారు. ఎనిమిది సార్లు లోక్‌సభ ఎంపీగా, రెండు సార్లు రాజ్యసభ సభ్యునిగా, జార్ఖండ్ ముఖ్యమంత్రిగా ఎనలేని సేవలు అందించారని సీఎం తెలిపారు. శిబు సోరెన్ కుమారుడు, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, ఆయన కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సానుభూతి తెలియజేశారు.

## అక్రమ మట్టి, ఇసుక రవాణా పై ఉక్కుపాదం

వార్తా 2 లో

# జూబ్లీహిల్స్ నియోజకవర్గ

## అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుంది:రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**జూబ్లీహిల్స్ ప్రజాబలం ప్రతినిధి:** ఆగస్ట్ 4, 2025:జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

సోమవారం జూబ్లిహిల్స్ నియోజకవర్గంలోని షేక్ పేట వార్డు పరిధిలోని వినాయక్ నగర్, షేక్ పేట లలో 1 కోటి 5 లక్షల 30 వేల రూపాయలతో,యూసఫ్ గూడ సర్కిల్ లో 1 కోటి 11 లక్షల రూపాయలతో

చేపట్టనున్న పలు సీసీ రోడ్డులు, విడిసీసీ(వాక్యూమ్ డీవాటరేటెడ్ సిమెంట్ కాంక్రీట్) రోడ్డు, వినాయక నగర్ పార్క్ పునరుద్ధరణ పనులకు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, గడ్డం వివేక్ వెంకటస్వామి , మేయర్ గద్వాల విజయలక్ష్మి లు శంకుస్థాపన చేశారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ....

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. నగరంలో మౌలిక సదుపాయాలు పెంపు పై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలకు పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్ర కార్మిక, ఉపాధి, భూగర్భ గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ... స్థానిక ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రజలు ఇచ్చిన మద్దతుకు కృతజ్ఞతగా అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయని చెప్పారు. డ్రైనేజీ, రోడ్లు, వీధిదీపాలు వంటి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా మంత్రి అధికారులను ఆదేశించారు

మేయర్ గద్వాల శ్రీమతి విజయలక్ష్మి మాట్లాడుతూ...

గ్రేటర్ హైదరాబాద్ నగరంలో మౌలిక సదుపాయాలు పెంపొందించేందుకు అనేక అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చేపట్టిందన్నారు.జీహెచ్ఎంసి కార్పొరేటర్ లు తమ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు ఉంటేసంబంధిత ప్రతిపాదనలతో ఇంచార్జీ మంత్రి దృష్టికి గానీ,తనదృష్టికి గానీ తీసుకువస్తే పనులను మంజూరు చేస్తామని మేయర్ తెలిపారు.

దేశంలోనే గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని , జూబ్లీ హిల్స్ నియోజకవర్గాన్ని అత్యుత్తమ నగరంగా, నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని ప్రజా ప్రతినిధులు తమవంతు సహకారం అందించాలనీ మేయర్ కోరారు.

కార్యక్రమంలో జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, జిల్లా కలెక్టర్ శ్రీమతి దాసరి హరి చందన, స్థానిక కార్పొరేటర్ లు, డిప్యూటీ కమిషనర్ లు ,కాలనీ పెద్దలు, మహిళా సంఘాలు సభ్యులు, యువత పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లు అమోదించుకుంటాం మంత్రి పొన్నం



**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి** మంకమ్మతోటలో పొన్నం కాంప్లెక్స్ వద్ద నూతనంగా నిర్మించిన మినిస్టర్ క్యాప్ కార్యాలయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. క్యాంప్ కార్యాలయంలో కుటుంబ సభ్యుల తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి అందుబాటులో ఉండడానికి క్యాంప్ కార్యాలయం ప్రారంభించడం జరిగింది. అన్ని రకాల అర్జీలు, విజ్ఞాపన పత్రాలు, సీఎం రిలీఫ్ ఫండ్, ఆస్పత్రికి సంబంధించిన సహాయాలు, విద్యార్థులు, మహిళలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమాచారం అందుబాటులో ఉంటుంది. ప్రజాపాలన ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ శాసనసభలు చేసిన చట్టాన్ని గవర్నర్ నుండి రాష్ట్రపతికి పంపించాం. బిల్లు ఆమోదంపై కాంగ్రెస్ బీసీ నేతలు , అన్ని రాజకీయ పార్టీల నేతలు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవడానికి ఢిల్లీ వెళ్తున్నాం.బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదించుకుంటామన్నారు.

తెలంగాణ ఉద్యమంలో పార్టీలకతీతంగా ఎలా ఉద్యమం చేశామో..ఇప్పుడు కూడా ప్రభుత్వం తీసుకున్న గొప్ప చారిత్రాత్మక నిర్ణయాన్ని సాధించడానికి ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి. 5, 6, 7 తేదీల్లో ఢిల్లీలో జరిగే కార్యక్రమాలను విజయవంతం చేయాలి. కేంద్రంలో ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి మంత్రులు బీసీ ప్రజాప్రతినిధులు సానుకూలంగా కార్యాచరణ తీసుకోవాలి. ప్రభుత్వ ప్రతిపాదనను అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అర్హత వేటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 04(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/**పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలపై వెంటనే అనర్హత వెటు వేయాలని అసెంబ్లీలోని గాంధీ విగ్రహం ముందు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిర్వహించిన ధర్నాలో సంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యే లు చింత ప్రభాకర్,మాణిక్ రావు పాల్గొన్నారు,అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అందుబాటులో లేకపోవడంతో గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ పార్టీ మారిన ఎమ్మెల్యేలపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పిందన్నారు,పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని తెలిపారు,పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అర్హత వేటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని సభపాతిని కోరుతున్నామని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తెలిపారు

ప్రజాబలం

5 ఆగస్ట్ 2025 మంగళవారం

## మరో మైలురాయి చేరిన ఇస్రో

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చరిత్రలో మరో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. 2025 జూలై 30 బుధవారం సాయంత్రం 5:40 గంటలకు శ్రీహరి కోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం రెండవ లాంచ్ ప్యాడ్ నుండి జీఎస్ఎల్వీ -ఎఫ్16 రాకెట్ విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లింది. ఈ మిషన్ కేవలం భారతదేశ అంతరిక్ష శక్తిని చాటి చెప్పడమే కాకుండా ప్రపంచ శాస్త్రవేత్తల మధ్య సహకారానికి నిదర్శనం. సుమారు 1.5 బిలియన్ అమెరికన్ డాలర్ల అంచనా వ్యయంతో కూడిన ఈ భారీ అంతరిక్ష మిషన్ నాసా, ఇస్రో సంయుక్తంగా పనిచేయడం ద్వారా ఆర్థిక భారాన్ని, సాంకేతిక నష్టాలను పంచుకోవడానికి వీలు కల్పించింది. ఈ రాకెట్ 51.7 మీటర్ల ఎత్తు, సుమారు 420 టన్నుల బరువు కలిగి ఉంది. ఇస్రో చేపట్టిన 18వ జీఎస్ఎల్వీ రాకెట్ ప్రయోగం. పైగా ఇస్రో సొంత క్రయోజెనిక్ ఇంజిన్ను ఉపయోగించి చేసిన 12వ ప్రయోగం. సాధారణంగా భూమికి అత్యంత ఎత్తులో ఉండే కక్ష్యలలో ఉపగ్రహాలను ప్రవేశపెట్టడానికి ఉపయోగించే ఈ రాకెట్ను ఈ సారి సూర్య సమకాలిక ధ్రువ కక్ష్యలోకి పంపడం ద్వారా ఇస్రో తన సాంకేతిక సామర్థ్యాన్ని ప్రదర్శించింది. ఇది ఏ రకమైన మిషన్లకైనా రాకెట్లను ఉపయోగించగల ఇస్రో నైపుణ్యాన్ని తెలియజేస్తుంది. మూడు దశల ఈ రాకెట్ మొదటి దశ ఘన ఇంధనంతో, రెండవ దశ ద్రవ ఇంధనంతో, మూడవ దశ అధునాతన క్రయోజెనిక్ ఇంజిన్తో పనిచేసింది. గతంలో అనేక దేశాలు ఈ సాంకేతికతను భారతదేశంతో పంచుకోవడానికి నిరాకరించాయి.

ఈ ఉపగ్రహం సాధారణ ఉపగ్రహంలా కాకుండా ప్రపంచంలోనే మొదటిసారిగా రెండు వేర్వేరు పౌనఃపున్యాలను (ఎల్-బ్యాండ్, ఎస్-బ్యాండ్) ఉపయోగించే రాడార్ వ్యవస్థను కలిగి ఉంది. ఈ రెండు పౌనఃపున్యాల వలన 'నిసార్' మేఘాలను కూడా ఛేదించి పగలు, రాత్రి తేడా లేకుండా భూమిపై, మంచుపై ఉన్న ప్రాంతాలను చాలా స్పష్టంగా చిత్రీకరించగలదు. ఈ మిషన్ ప్రపంచ వ్యాప్తంగా ఎంతో కీలకమైన సమాచారాన్ని అందిస్తుంది. ప్రకృతి వైపరీత్యాలపై విలువైన సమాచారాన్ని అందిస్తుంది. హిమాలయ పర్వతాలలో హిమానీ నదాలు, మంచు పలకల ఆరోగ్యంపై, నీటి లభ్యతను అంచనా వేయడానికి, హిమానీ నద సరస్సుల నుండి వచ్చే వరదలను అంచనా వేయడానికి సహాయపడుతుంది. అడవుల ఆరోగ్యం, వృక్షజాలం, కార్బన్ నిల్వలు, భూమిపై పచ్చదనాన్ని పర్యవేక్షించి వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి సహాయపడుతుంది. ఈ సమాచారాన్ని అందించి ప్రపంచ వ్యాప్తంగా విపత్తు ప్రతిస్పందన ప్రయత్నాలను మెరుగు పరుస్తుంది. ఈ మిషన్, అంతరిక్షంలో అంతర్జాతీయ సహకారానికి బలమైన చిహ్నం. ప్రపంచంలోని రెండు ప్రముఖ అంతరిక్ష సంస్థలు ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడానికి ఎలా కలిసి వచ్చాయో ఇది చూపిస్తుంది. పైగా ప్రపంచ అంతరిక్ష రంగంలో భారతదేశ స్థానాన్ని నమ్మకమైన, సమర్థవంతమైన భాగస్వామిగా బలపరుస్తుంది. గగన్యాన్ మానవ అంతరిక్ష ప్రయాణ కార్యక్రమం, భారతీయ అంతరిక్ష కేంద్రం అభివృద్ధి వంటి భవిష్యత్ ప్రతిష్టాత్మక మిషన్లకు మార్గం సుగమం చేస్తుంది. నిసార్ ఉత్పత్తి చేసే డేటా ఉచితంగా అందుబాటులో ఉంటుంది. దీని ప్రయోజనాలు ప్రపంచ వ్యాప్తంగా శాస్త్రవేత్తలు, ప్రభుత్వాలు, విపత్తు నిర్వహణ సంస్థలచే పొందబడతాయి. వాతావరణ మార్పులు, పెరుగుతున్న ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో 'నిసార్' వంటి మిషన్లు కేవలం శాస్త్రీయ విజయాలు మాత్రమే కాకుండా విధాన నిర్ణయాలు, ప్రమాద అంచనా, ప్రపంచ స్థిరత్వాన్ని పెంపొందించడానికి అనివార్యమైన సాధనాలు..?ఈ మిషన్ విజయవంతం కావడం భారతదేశానికి ఎంతో గర్వించదగిన క్షణం!

# అక్రమ మట్టి, ఇసుక రవాణా పై ఉక్కుపాదం

**అనుమతిలేని తరలింపు పై ప్రత్యేక నిఘా**

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బీ గితే ఆద్వర్యంలో సంయుక్తంగా దాడులు**

**కేసులు నమోదు.. వాహనాలు సీజ్**

**జరిమానా విధించి ప్రభుత్వ ఖజానాకు జమ**



















**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్ట్- 04 (ప్రజాబలం ప్రతినిధి)**జిల్లాలో మట్టి, ఇసుక అక్రమ రవాణా పై జిల్లా అధికార యంత్రాంగం ఉక్కు పాదం మోపుతోంది. అనుమతి లేకుండా తరలింపుపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వరుస దాడులు కొనసాగుతున్నాయి. అక్రమ రవాణా దారులు పై కేసులు నమోదు చేస్తూ.. వాహనాలు సీజ్ చేయిస్తున్నది.

సహజ వనరుల సంరక్షణ..

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బీ గితే జిల్లాలోని సహజ వనరుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు, ప్రణాళిక ప్రకారం తీసుకుంటున్నారు. ప్రభుత్వ పథకాలు, నిర్మాణాల కోసం నిబంధనల మేరకు తరలించేందుకు కలెక్టర్ అనుమతి ఇస్తున్నారు.

**పదుల సంఖ్యలో వాహనాలు సీజ్..**

జూలై 21 వ తేదీన ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ లో హిటాచి యంత్రం, 12 వ తేదీన ఇల్లంతకుంట మండలం గాలిపెల్లిలో జేసీబీ, ఐదు ట్రాక్టర్లు, 10వ తేదీన ముస్తాబాద్ మండలం చిప్పలపల్లిలో జేసీబీ, ఐదు ట్రాక్టర్లు, జూన్ 28వ తేదీన ఇందిరమ్మ ఇళ్లకు అని వాహనాలకు బ్యానర్ కట్టి వేములవాడ రూరల్ మండలంలోని కొడిముంజ-అనుపురం పరిసరాల్లో అక్రమ రవాణా చేస్తున్న 10 టిప్పర్లు, 2 ట్రాక్టర్లు, 2 జేసిబీలు, 2 హిటాచి యంత్రాలు, అదే నెల 22 వ తేదీన ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ లో హిటాచీ, జేసీబీ, అలాగే ఒక టిప్పర్ ను సీజ్ చేసి, పోలీస్ స్టేషన్ల, ఎస్పీ కార్యాలయం కు తరలించారు.

**కేసులు నమోదు చేసి.. జరిమానా విధించి..**

ప్రభుత్వ పథకాలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం నిబంధనల మేరకు తరలించేందుకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అనుమతి ఇస్తున్నారు. నిర్మాణదారులకు ఇసుక, మట్టి కోసం ఇబ్బంది పడకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. ఇందిరమ్మ ఇండ్లకు కావాల్సిన ఇసుక, మట్టి సమకూర్చాలని ఆయా మండలాల తహసీల్దార్లను ఆదేశించారు.

జరిమానా విధించి ప్రభుత్వ ఖజానాకు జమ

అనుమతి లేకుండా మొరం, మట్టి తరలిస్తున్న 691 వాహనాలను మైనింగ్ శాఖ ఆద్వర్యంలో సీజ్ చేసి రూ. 1,02,026 జరిమానా విధించారు. అలాగే అధికారికంగా అనుమతి లేకుండా మొరం, మట్టి తవ్వకాలు చేస్తున్న జిల్లాలోని ఆయా మండలాల్లో నలుగురికి రూ. 2,87,515 జరిమానా విధించి ప్రభుత్వ ఖజానాకు జమ చేయడం జరిగింది.

**ప్రభుత్వ సెలవు రోజుల్లో అనుమతులు ఇవ్వవద్దు**


ప్రభుత్వ పథకాలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం ప్రభుత్వ సెలవు దినాల్లో ఇసుక, మట్టి తరలించవద్దని, ఆయా మండలాలకు తెలిపిన ప్రభుత్వ పని దినాలలో మాత్రమే అనుమతులు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో అక్రమంగా మట్టి, ఇసుక తరలిస్తే ఉపేక్షించమని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జిహెచ్ఎంసి అబిడ్స్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఉమా ప్రకాష్‌కు వినతిపత్రం ఇచ్చిన :ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు








హైదరాబాద్, ఆగస్టు 4:సెంట్రల్ హైదరాబాద్‌లో ఫుట్‌పాత్ ఆక్రమణలు మరియు ప్రజా ఇబ్బందులపై ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు యాంటీ కరప్షన్ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజా ఫుట్‌పాత్‌లపై పెరుగుతున్న ఆక్రమణలు మరియు దాని ఫలితంగా సాధారణ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను హైలైట్ చేస్తూ, అవినీతి నిరోధక ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు సోమవారం జిహెచ్ఎంసి అబిడ్స్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఉమా ప్రకాష్‌కు వినతిపత్రం సమర్పించారు.

హనుమాన్ టెక్డి మరియు బొగ్గులకుంట ప్రాంతాలలోని తినుబండారాల తీవ్రమైన ఫుట్‌పాత్ ఆక్రమణలను ఈ సమస్యను ఎత్తి చూపారు, వీటిలో నైనతారా, మయూర్ పాన్ షాప్, రాధే రాధే, నరయింగ్ చాట్, రాయల్ టిఫిన్ ,తాజ్జా టిఫిన్లు ప్రగతి టిఫిన్లు మరియు రాయల్ టిఫిన్లు ఉన్నాయి. ఈ అక్రమ ఆక్రమణలు పాదచారుల రాకపోకలకు ఆటంకం కలిగించడమే కాకుండా, ప్రయాణికులు మరియు నివాసితులకు పెద్ద ఎత్తున ట్రాఫిక్ రద్దీని కలిగిస్తున్నాయి, దీనివల్ల ప్రయాణికులు మరియు నివాసితులు ప్రమాదంలో పడ్డారు.

ఇంకా, మొజాం జాహి మార్కెట్ సమీపంలోని పూల మార్కెట్ లోపల వ్యర్థాలను పారవేయడం మరియు ఆక్రమణల అంశాన్ని కూడా బజరంగ్ సేన లేవనెత్తింది, ఇది ప్రజారోగ్యం మరియు పరిశుభ్రత సమస్యగా మారింది.జి హెచ్ ఎం సి ప్రధాన కార్యాలయం, సంబంధిత సర్కిల్ కార్యాలయాలు మరియు ట్రాఫిక్ విభాగానికి 25 సార్లకి పైగా విజ్ఞప్తులు సమర్పించినప్పటికీ, నేటికీ ఎటువంటి చర్యలు లేదా అమలు చర్యలు తీసుకోలేదని నొక్కి చెప్పారు.ఈ అక్రమ నిర్మాణాలను తొలగించడానికి, క్రమం తప్పకుండా వ్యర్థాల నిర్వహణను నిర్ధారించడానికి మరియు పౌరుల భద్రత మరియు సౌలభ్యం కోసం సరైన పాదచారుల కోసం ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్ లను అక్రమించిన ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్ పోలీస్ అధికారులు వెంటనే జోక్యం చేసుకోనితగు చర్యలు తీసుకోవాలని అనిఅన్నారు.

# పీఎం ప్రణయ్ పునరుజ్జీవం ఇచ్చేనా?

వ్యవసాయ భూములలో జీవ శక్తి తగ్గిపోతోంది, మట్టిలోని సూక్ష్మ జీవుల ఉనికి క్రమంగా క్షీణిస్తోంది, ఎరువుల ఖర్చులు రైతుకి భారం అవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రకృతికి అనుకూలమైన వ్యవసాయానికి అవసరం పెరిగింది. గత కొంతకాలంగా దేశవ్యాప్తంగా రైతులు అధికంగా రసాయన ఎరువులపై ఆధారపడుతున్నారు. దీని వల్ల పంటల్లో తాత్కాలికంగా దిగుబడి పెరిగినప్పటికీ, మట్టిలో జీవశక్తి తగ్గిపోతోంది. దీర్ఘకాలంగా ఇది మానవ ఆరోగ్యం పైనా ప్రభావం చూపిస్తోంది. అందుకే ప్రత్యామ్నాయ ఎరు వుల వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఏర్పడింది. ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఓ కీలకమైన నిర్ణయమే... ప్రధానమంత్రి ప్రాణమ్ పథకం. 2023 జూన్ 28న కేంద్ర వ్యవసాయ శాఖ ఈ పథకాన్ని ప్రారంభించింది. ముఖ్యంగా ఈ పథకం మూడు ప్రధాన లక్ష్యాలపై దృష్టిపెడుతోంది. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడంతో పాటు సేంద్రియ, జీవ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించడం, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ఈ పథకంలో ముఖ్యమైన అంశం ఇన్‌సెంటివ్ మెకానిజం. అంటే ఏ రాష్ట్రం రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తే, ఆ రాష్ట్రానికి కేంద్రం ఆదా అయిన సబ్సిడీలో 50% మళ్లీ గ్రాంట్‌గా ఇస్తుంది. అందులో 70% జీవన ఎరువులు మౌలిక సదుపాయాల అభివృద్ధికి, 30% అవగాహన కార్యక్రమాలు, రైతుల శిక్షణకు వినియోగించవచ్చు. అంటే దీని ద్వారా రాష్ట్రాలకు ప్రోత్సాహం, రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం, ప్రకృతికి రక్షణ అన్నీ సాధ్యపడతాయి. 2024 ఆగస్టు 9 నాటికి అన్ని రాష్ట్రాలు ప్రాణమ్ పథకంలో చేరాయి. గోభర్ధన్ యూనిట్ల నుండి వచ్చే సేంద్రియ ఎరువులకు రూ. 1500 టన్నుకు ప్రోత్సాహకం. 2023లో రూ. 1451.84 కోట్లు మార్కెట్ అభివృద్ధి సహాయంగా కేటాయించబడ్డాయి. యూరియా గోల్డ్ (సల్ఫర్ కోటెడ్ యూరియా) లాంటి ఉత్పత్తులు నేల పోషక లోపాలు తీర్చే లక్ష్యంతో తీసుకువచ్చారు. కానీ పథకం విజయవంతం కావాలంటే కొన్ని ప్రశ్నలు ఎదురవుతాయి. అన్ని రాష్ట్రాలు వాస్తవంగా ఎరువుల వినియోగం తగ్గించగలవా? బయో ఎరువుల సరఫరా, నాణ్యతపై రైతులకు నమ్మకం ఏర్పడిందా? అంతర్జాతీయ ఎరువుల దిగుమతులపై ఆధారాన్ని దేశీయంగా తగ్గించగలమా? ఈ అంశాలపై స్పష్టమైన కార్యాచరణ లేకుంటే, ఎంత మంచి పథకం అయినా ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవచ్చు. పునరుత్పాదక వ్యవసాయం అనేది ఫలిత-ఆధారిత ఆహార ఉత్పత్తి వ్యవస్థ, ఇది నేల ఆరోగ్యాన్ని పెంపొందించి వాతావరణం, నీటి వనరులతోపాటు జీవవైవిధ్యాన్ని రక్షిస్తుంది. పొలాల ఉత్పాదకతను లాభదాయకతను పెంచుతుంది. రసాయన ఎరువులపై సబ్సిడీ భారం 2022-23 ఆర్థిక సంవత్సరానికి సుమారు ?2.25 లక్షల కోట్లు ఉండటం గమనించదగ్గ విషయం, ఇది 2021-22 ఆర్థిక సంవత్సరం (?1.62 లక్షల కోట్లు) కంటే 39 శాతం ఎక్కువ. 2012-13 నుండి 2021-22 వరకు నత్రజని ఎరువుల వినియోగం, ముఖ్యంగా యూరియా వినియోగం తగ్గలేదని చూపిస్తుంది. అయితే, సబ్సిడీ బిల్లు గణనీయంగా పెరిగింది. కాబట్టి, ప్రాణమ్‌ను ప్రోత్సహించడం వల్ల ప్రభుత్వం సబ్సిడీ బిల్లులను, ఆర్థిక లోటును తగ్గించడంలో సహాయపడుతుంది. రసాయన ఎరువులపై సబ్సిడీలను క్రమంగా తొలగించడం ప్రత్యామ్నాయ లేదా బయో-ఎరువుల స్వీకరణను ప్రేరేపిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలు దీన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలి, రైతులకు ప్రత్యక్ష లాభం కనబడేలా వినియోగం, అవగాహన పెరగాలి. రైతు శిక్షణ కేంద్రాలు, డెమో ప్రాజెక్టులు ఏర్పడాలి. ఐ.ఎఫ్.ఎం.ఎస్, ఈ.ఎఫ్.ఎం.ఎస్ వంటి డిజిటల్ మానిటరింగ్ వ్యవస్థలు సమర్థవంతంగా అమలు కావాలి. రైతు సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, యూనివర్సిటీలను భాగస్వాములుగా మార్చాలి. ఈ పథకం సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయ పునరుజ్జీవానికి ఊపిరినిస్తుంది. ఇది ఎరువులపై ఆధారపడే వ్యవసాయం నుంచి స్వయం సమృద్ధ వ్యవస్థల వైపు భారత వ్యవసాయం అడుగులు వేయడానికి అవకాశంగా మారాలి. ఇది కేవలం ఒక పథకం మాత్రమే కాదు ప్రకృతితో మానవుడి పునఃసంబంధానికి సంకేతం. దీని వలన రైతుకు మేలు జరుగుతుంది, భవిష్యత్తు తరాలకి ఆరోగ్యం లభిస్తుంది. మట్టిలో జీవం వుంటేనే మానవాళికి జీవితం ఉంటుందనే వాస్తవాన్ని విస్మరించవద్దు.

## కామన్ మ్యాన్ మాదిరిగా సీఎం... సీబీఎన్ 2.0

విజయవాడ, ఆగస్టు4, ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. పాలనా విధానంలోనే కాదు.. ప్రజలతో మమేకమయ్యే తీరు కూడా మారింది. నారా చంద్రబాబు నాయుడు ఏపీ సీఎం అప్పుడప్పుడు కామన్ మ్యాన్‌లానూ మారిపోతున్నారు. ఒకప్పటి చంద్రబాబుకు.. ఇప్పుడు కనిపిస్తున్న చంద్రబాబుకు చాలా తేడా ఉంది. ప్రజాసేవే అసలైన రాజకీయం అని నమ్మిన నాయకుడు.. ఆ ప్రజలతోనే మమేకమవుతున్నారు. జనంలో ఉంటున్నారు. జనంలా ఉంటున్నారు. చంద్రబాబు గతంలో సీఎంగా ఉన్నప్పుడు.. ఎక్కువగా పరిపాలనలోనే బిజీగా ఉండేవారు. ఆఫీసుకే పరిమితమయ్యేవారు. ఇప్పుడు ప్రజల మధ్యకే నేరుగా వెళ్తున్నారు. సీఎం అంటే సిన్సియర్‌గా పాలనపై దృష్టిపెట్టడమే కాదు.. అప్పుడప్పుడు సింపుల్‌గా ఇలా జనాలతో కనెక్ట్ అవడం కూడా అనే కొత్త ఒరవడికి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. సింప్లిసిటీ అంటే ఏమిటో చూపించిన సీఎం.

**జూలై 2 వ తేదీ.. తూర్పుగోదావరి జిల్లా...**

రెండు కిలోమీటర్లమేర పోశిబాబును తన కారులో వెంటపెట్టుకుని చర్మకారుని ఇంటికి చంద్రబాబు వెళ్లారు. కొవ్వూరు నియోజకవర్గంలోని ధర్మవరం నుంచి మలకపల్లి వరకూ తన కారులోనే పోశిబాబును ఎక్కించుకుని సీఎం ప్రయాణించారు. కారులో వెళ్తూ పోశిబాబుతో ముఖ్యమంత్రి వివిధ అంశాలపై మాట్లాడారు. పోశిబాబునుంచి సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నారు. చర్మకారుడు పోశిబాబు కుటుంబ సభ్యుల వివరాలు, వాళ్లు ఏం చేస్తున్నారనే అంశంపై ఆరా తీశారు

**ఆగస్టు 2వ తేదీ ప్రకాశం జిల్లా..**

ప్రకాశం జిల్లా దర్శిలో అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని కూడా ఎప్పటిలా కాకుండా.. వినూత్నంగా ప్రారంభించారు సీఎం చంద్రబాబు. భారీ వేదిక లేదు.. భారీ టెంట్లు లేవు.. కుర్చీలు లేవు.. దద్దరిల్లిపోయే సౌండ్ లేదు.. దిమ్మతిరిగిపోయే ఏర్పాట్లు లేవు. మండుటెండలో.. పంటల పొలాల మధ్యలో.. రైతన్నల సమక్షంలోనే.. సూపర్ సిక్స్ హామీల్లో కీలకమైన అన్నదాత సుఖీభవ పథకాన్ని.. ప్రశాంతమైన వాతావరణంలో విజయవంతంగా నెరవేర్చింది కూటమి ప్రభుత్వం. కల్లంలో ఏర్పాటు చేసిన మంచం మీదే కూర్చున్నారు. రైతులతో పాటే సింపుల్‌గా కుర్చీలో రిలాక్స్ అయ్యారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా రెట్టింపు సంక్షేమం అందుకున్న ప్రజలు సంతోషంగా ఉన్నారని.. ఇంతకంటే తనకు కావాల్సిందేముందని బాబు చెబుతున్న తీరు చూస్తుంటే.. ఆయనలో వచ్చిన మార్పు స్పష్టంగా కనిపిస్తోంది.

**రోజుకు ఒక్కసారైనా నన్ను తలుచుకుంటారా...**

ఎన్ని కష్టాలున్నా.. అవన్నీ తన వరకే పరిమితమని.. జనం సుఖ,సంతోషాలతో ఉండాలనేదే తన ఆకాంక్ష అని అంటున్నారు. రోజుకు ఒక్కసారైనా తనని తలుచుకుంటారా? అని జనాన్ని అడగడం కూడా కొత్తగా కనిపిస్తోంది. రాజకీయ నేతగా, సీఎంగా.. చంద్రబాబు రాజకీయ జీవితం ఎప్పుడూ విజన్, క్రమశిక్షణ, అభివృద్ధి అనే వాటి చుట్టే తిరుగుతూ ఉంటుంది. కానీ.. నవ్యాంధ్రప్రదేశ్ సీఎంగా రెండోసారి అధికారం చేపట్టాక.. బాబులో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. పేదల సేవ అనే కార్యక్రమంతో.. జనంతో మమేకమై, వారి మధ్యే ఎక్కువ సమయం గడుపుతున్నారు. పేదల సేవకు పెద్దపీట వేస్తూ, ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజల మధ్యకు తీసుకెళ్తూ కొత్త ఒరవడి సృష్టించారు. ఈ మార్పు కేవలం రాజకీయ వ్యూహం మాత్రమే కాదు.. రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలనే నిజమైన సంకల్పానికి నిదర్శనం. టెక్నాలజీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఆర్థిక వృద్ధిపైనే దృష్టి. నిజానికి చంద్రబాబు ఎప్పుడు సీఎంగా ఉన్నా.. టెక్నాలజీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఆర్థిక వృద్ధిపై దృష్టి సారించిన నాయకుడిగానే కనిపించేవారు. అమరావతిని ఆధునిక రాజధానిగా రూపొందించే విజన్‌తో.. ఆయనెప్పుడూ బిజీగానే గడిపేవారు. కానీ.. ఇప్పుడు చంద్రబాబు ఫోకస్ ఏపీ అభివృద్ధితో పాటు ప్రజల సమస్యలు, పేదల సంక్షేమం చుట్టే తిరుగుతోంది.

**కుప్పంలో 250 కుటుంబాల దత్తత**

పీ4 పథకంలో భాగంగా.. తన సొంత నియోజకవర్గం కుప్పంలో 250 కుటుంబాలను దత్తత తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల పేద కుటుంబాలను దత్తత తీసుకోవాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని తీసుకొచ్చారు. ఇందులో.. ఆయన కుటుంబం కూడా భాగస్వామ్యం కావడం విశేషం. ఇది.. చంద్రబాబులోని సామాజిక స్పృహని, నాయకత్వంలో సానుభూతిని ప్రతిబింబిస్తోంది. కడప జిల్లా గూడెం చెరువు గ్రామంలో నిర్వహించిన పేదల సేవలో కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. గూడెంచెరువు గ్రామంలోని ఉల్సాల అలివేలమ్మ ఇంటికెళ్లి.. వారితో కాసేపు ముచ్చటించారు. వారి బాగోగులను తెలుసుకున్నారు. అలివేలమ్మకు వితంతు పెన్షన్ అందించారు. వారింట్లో ఉన్న చేనేత మగ్గాన్ని సీఎం చంద్రబాబు పరిశీలించారు. అక్కడి నుంచి బుల్లెట్ ప్రూఫ్ కారు వదిలి.. ఆటోలో సామాన్యుడిలా ప్రయాణించి.. ప్రజావేదిక దగ్గరకి చేరుకున్నారు. మార్గం మధ్యలో ఆటో డ్రైవర్ల ఇబ్బందుల గురించి, కూటమి ప్రభుత్వ పాలన గురించి ఆరా తీశారు. నెలలో ఒక్కసారైనా ఇలా జనంలోకి చంద్రబాబు. సాధారణంగా ఫించన్ అందించాలంటే.. ఓ గ్రామ స్థాయి అధికారి వెళితే సరిపోతుంది. కానీ.. సీఎం చంద్రబాబే నేరుగా వెళ్లి ఫించన్ అందించడమే ఇప్పుడు సరికొత్తగా అనిపిస్తోంది. ఇలా చేయడం వల్ల.. జనంలో సీఎం అంటే భరోసా పెరుగుతుంది. ఎప్పుడూ వార్తా పత్రికలు, టీవీల్లో కనిపించే ముఖ్యమంత్రి.. తమ ఇంటికి రావడంతో.. ఏవైనా సమస్యలుంటే నేరుగా ఆయనకే చెప్పుకునేందుకు వీలుంటుంది. ప్రభుత్వ పాలనపైనా తమ అభిప్రాయాన్ని నేరుగా సీఎంకే చెప్పే అవకాశం ఉంటుంది. తమ పాలనపై జనం ఏమనుకుంటున్నారనేది కూడా ముఖ్యమంత్రికి క్లియర్‌గా తెలుస్తుంది. అందుకోసమే.. నెలలో ఒకసారైనా ఇలా జనం మధ్యలోకి వెళ్తున్నారు సీఎం చంద్రబాబు.

**గండి కోటలో విద్యార్ధులతో ముచ్చ**

ఓ ముఖ్యమంత్రి.. గండికోట లాంటి టూరిస్ట్ స్పాట్‌ని సందర్శిస్తే.. చుట్టూ నాయకులు, అది కారులు.. హడావుడి.. ఆ సీనే వేరేలా ఉంటుంది. కానీ.. చంద్రబాబు గండికోట టూర్‌లో అలాంటివేవీ కనిపించలేదు. సీఎం సింపుల్‌గా కారు దిగి.. స్థానికంగా ఉండే గైడ్‌తోనూ, టూరిజం సిబ్బందితోనూ, స్థానికులతోనూ ముచ్చటించారు. టూరిస్టుల రాక, వసతుల గురించి అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. టూరిజం పరంగా గండికోటను మరింత డెవలప్ చేసేందుకు.. ఏమేం వసతులు కల్పించాలి? ఎలాంటి ఏర్పాట్లు చేయాలని.. అక్కడున్న వాళ్లనే అడిగి తెలుసుకున్నారు. ఇదే విషయంలో.. సింపుల్‌గా టూరిజం శాఖ అధికారులతో ఓ రివ్యూ చేసి.. అవసరమైన నిధులు మంజూరు చేస్తే అయిపోతుందనుకోలేదు బాబు. అక్కడికి వెళ్లి.. అక్కడున్న వాళ్లతో మాట్లాడిక.. ఏం కావాలో అడిగి తెలుసుకోవడమే.. ఇప్పుడు చంద్రబాబులో వచ్చి మార్పు. ఇదే.. ఇప్పుడు స్పష్టంగా తెలుస్తోంది. చంద్రబాబు అంటే.. ప్రజలతో సన్నిహితంగా మెలిగే నాయకుడిగా కంటే.. ఓ విజనరీ అడ్మినిస్ట్రేటర్‌గానే గుర్తింపు ఎక్కువ. కానీ.. ఈ బాబు.. ఆ బాబు కాదు. ఇప్పుడంతా.. అప్‌డేటెడ్ పబ్లిక్ వెర్షన్. ప్రతి పథకాన్ని జనంలోకి వెళ్లి ప్రారంభిస్తున్నారు. జనానికే.. నేరుగా అందిస్తున్నారు. తమ ప్రభుత్వం వల్ల జరుగుతున్న మంచిని.. ప్రజలకే వివరిస్తున్నారు. చంద్రబాబులో ఇంతటి మార్పు ఎందుకొచ్చింది? దీని వెనుక రాజకీయ వ్యూహం దాగుందా? జనం విషయంలో తెలుస్తున్న చంద్రబాబు చిత్తశుద్ధి! ప్రజలు ఎన్నుకున్న నాయకుడు.. ప్రజా పాలనపై దృష్టి పెట్టడమే కాదు.. అప్పుడప్పుడు ప్రజలతోనూ కలిసిపోతున్నారు. సామాన్యులతో.. సామాన్యుడిలా మెలుగుతున్నారు సీఎం చంద్రబాబు. జనాన్ని నేరుగా కలిసేందుకు, వారి సమస్యల్ని వినేందుకు సమయం కేటాయిస్తున్నారు. ఈ మార్పు.. ఓ రాజకీయ వ్యూహంగా కనిపిస్తున్నప్పటికీ.. జనం విషయంలో చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధి కూడా స్పష్టంగా తెలుస్తోంది. సత్యసాయి జిల్లాలో కొత్తచెరువు పాఠశాలలో టీచర్‌గా మారి.. విద్యార్థులకు పాఠాలు బోధించారు. వారితో కలిసి.. మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులకు పెడుతున్న ఆహార పదార్థాల నాణ్యతపై ఆరా తీశారు. తల్లికి వందనం పథకం లబ్ధిదారుల్ని నేరుగా కలిసి.. వారి స్పందనని తెలుసుకున్నారు. కుప్పంలో ఇంటింటికీ తిరిగి.. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. జనం సాధకబాధకాలు వింటూ ముందుకు సాగుతున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో సామాన్య ప్రజల ఇళ్లకు నేరుగా వెళ్లడం. వారి బాగోగులు తెలుసుకోవడం చేశారు. మలకపల్లిలో చర్మకారుడు పోశిబాబును స్వయంగా తన కారులో ఎక్కించుకున్నారు. తన కాన్వాయ్‌లో కామన్ మ్యాన్‌తో కలిసి ప్రయాణించారు. పోశిబాబు వృత్తి, జీవన స్థితిగతులు, ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. పోశిబాబు ఇంటికి వెళ్లి డప్పులు, చెప్పుల తయారీ గురించి అడిగి తెలుసుకున్నారు. స్వయంగా.. చర్మకార పింఛను అందజేశారు. పేదల సేవలో కార్యక్రమంతో జనంలోకి సీఎం చంద్రబాబు. పేదల సేవలో కార్యక్రమంతో.. మత్స్యకారులు, పారిశుద్ధ్య కార్మికులు, చేనేత కార్మికులు, ఉపాధి హామీ కార్మికులు, బైక్ మెకానిక్.. ఇలా అన్ని వర్గాల ప్రజలను కలుసుకుంటున్నారు. ప్రజల మధ్యలో ఓ సామాన్యుడిగా కనిపిస్తూ, వారి ఆకాంక్షలను అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు చంద్రబాబు. గతంలో ఆయనపై వచ్చిన రాజకీయ విమర్శలను.. ఈ కొత్త విధానం ద్వారా సీఎం తిప్పికొడుతున్నారనే విశ్లేషణలు వినిపిస్తున్నాయ్. ముఖ్యంగా.. పీ4 లాంటి పథకాల ద్వారా పేదరిక నిర్మూలనకు చంద్రబాబు చేస్తున్న కృషి.. ఆంధ్రప్రదేశ్ ప్రజల్లో కొత్త ఆశల్ని రేకెత్తిస్తోంది. ఈ కార్యక్రమాల వెనుక రాజకీయ వ్యూహం ఉన్నా.. లేకపోయినా.. రాష్ట్ర ప్రజల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు.. చిత్తశుద్ధితో చంద్రబాబు చేస్తున్న ప్రయత్నంగా కనిపిస్తున్నాయ్. పైగా.. తన రాజకీయ ప్రత్యర్థి అయిన జగన్‌ని.. తిరిగి అధికారంలోకి రానివ్వనని చంద్రబాబు ఘంటాపథంగా చెబుతున్నారు. అది నెరవేరాలంటే.. జనంతో కనెక్ట్ అవడమే వన్ అండ్ ఓన్లీ ఆప్షన్ అని చంద్రబాబు భావించి ఉండొచ్చు. 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే బాబు గ్రౌండ్ ప్రిపేర్ చేసుకొని.. బలంగా ఉండాలనే ఆలోచన కనిపిస్తోంది. జగన్‌ని అధికారంలోకి రానివ్వొద్దంటే.. జనంలోనే ఎక్కువగా ఉండాలని చంద్రబాబు గట్టిగా డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.

## ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు మహర్దశ

ఒంగోలు, ఆగస్టు 4,ఏపీ ప్రభుత్వం మౌలిక వసతుల కల్పన మీద ప్రత్యేక దృష్టి సారించింది. రాష్ట్రాన్ని లాజిస్టిక్ హబ్‌గా మార్చాలనే ఉద్దేశంతో రహదారులు, విమానాశ్రయాల అభివృద్ధి చేపడుతోంది. ఈ క్రమంలోనే పలుచోట్ల రహదారుల రూపురేఖలు మారుతున్నాయి. తాజాగా నెల్లూరు జిల్లాలోని రెండు ప్రధాన రోడ్లపై ప్రభుత్వం దృష్టి సారించింది. కందుకూరు, కావలి పరిధిలోని రెండు రోడ్లను అభివృద్ధి చేయనున్నారు. కొన్ని చోట్ల కొత్తగా రోడ్లు నిర్మించనుండగా.. మరికొన్నిచోట్ల విస్తరించనున్నారు.ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత.. రాష్ట్రంలో రహదారుల రూపురేఖలు మారుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం సహకారంతో పలుచోట్ల జాతీయ రహదారుల నిర్మాణాలు, విస్తరణ పనులు చేపడుతున్నారు. అలాగే రాష్ట్ర రహదారుల అభివృద్ధిపైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంత రహదారులను అభివృద్ధి? చేస్తున్న ప్రభుత్వం.. రాష్ట్ర రహదారుల అభివృద్ధిపైనా ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలలో పలు రహదారులకు మహర్దశ పట్టనుంది. నెల్లూరు జిల్లాలోని కావలి, కందుకూరు నియోజకవర్గాల పరిధిలో ఉండే రెండు రోడ్ల రూపురేఖలు మారిపోనున్నాయి. నేషనల్ హైవే నిర్మాణంలో భాగంగా కొన్ని గ్రామాల్లో బైపాస్‌లు ఏర్పాటు చేశారు. అలాంటి చోట్ల కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. అలాగే పట్టణాలలో రహదారులను వెడల్పు చేయనున్నారు.మరోవైపు జాతీయ రహదారి 167- బీని ప్రకాశం జిల్లాలోని సింగరాయకొండ నుంచి కడప జిల్లాలోని మైదుకూరు వరకూ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. కందుకూరు, వలేటివారిపాలెం, పామూరు, సీఎస్ పురం మండలాల మీదుగా ఈ జాతీయ రహదారి నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. మొత్తం 190 కిలోమీటర్ల మేరకు జాతీయ రహదారి నిర్మాణం జరగనుంది. ఈ పనులను నాలుగు ప్యాకేజీలుగా విభజించారు. అందులో భాగంగా మొదటి ప్యాకేజీ కింద ప్రకాశం జిల్లా సింగరాయకొండ నుంచి మాలకొండ వరకూ 45 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయి. కందుకూరు, బడేవారిపాలెం, వలేటివారిపాలెం, చుండి వంటి చోట్ల బైపాస్‌లు నిర్మించగా.. ఇటీవల ప్రధానమంత్రి మోదీ చేతుల మీదుగా ప్రారంభం కూడా అయ్యాయి.

అయితే బైపాస్‌ల నిర్మాణం సమయంలో ఆయా గ్రామాల్లోని కొన్ని రోడ్లు దెబ్బతిన్నాయి. అలాగే కొన్నిచోట్ల విస్తరించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో దెబ్బ తిన్న చోట్ల కొత్త రహదారులు, పట్టణాలలో విస్తరణ పనులు చేపట్టనున్నారు. ఇందుకోసం జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ కూడా ప్రణాళికలు సిద్ధం చేసింది.అందులో భాగంగా కందుకూరులోని క్లబ్ రోడ్డు కూడలి నుంచి ఓవీరోడ్డు బైపాస్ వరకూ, పామూరు రహదారిలోని కల్లూరి కోటయ్య కాలనీ నుంచి చెర్లో పాలెం కూడలి వరకూ రహదారిని విస్తరించనున్నారు. అలాగే బడేవారిపాలెం, వలేటివారిపాలెంలో సీసీరోడ్లు, బీటీ రోడ్లు నిర్మించనున్నారు. మొత్తం 12 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం కోసం రూ. 10 కోట్లు కేటాయించారు.

## తీగలాగితే...

బెంగళూరు, ఆగస్టు 4, (న్యూస్ పల్స్) పక్షం రోజులుగా వార్తల్లో నిత్యం వినిపిస్తున్న పేరు ధర్మస్థల.. పరమ శివుడు మంజునాథుడిగా కొలువై ఉన్న పవిత్ర క్షేత్రం అది. కానీ, అక్కడ గతంలో పనిచేసిన ఓ పారిశుధ్య కార్మికుడు తాజాగా బయట పెట్టిన అపవిత్ర పనులు చర్చనీయాంశమయ్యాయి. వాటిపైనే పోలీసులు విచారణ జరుపుతున్నారు. కర్నాటక ప్రభుత్వం కూడా సిట్ ఏర్పాటు చేసింది. తాజాగా ఈకేసులో లభించిన ఆధారాలు ఇప్పుడు కీలకంగా మారాయి..కర్ణాటకలోని ధర్మస్థల, ఒక పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన ప్రదేశం, ఇప్పుడు దారుణమైన నేరాల కేంద్రబిందువుగా మారింది. ఈ ప్రాంతంలో యువతులపై జరిగిన అత్యాచారాలు, హత్యలను మాజీ పారిశుధ్య కార్మికుడు బయటపెట్టాడు. అతడు పోలీసులకు చేసిన ఫిర్యాదుగ్ర్భ్రాంతికర విషయాలను బయటపెట్టింది. ఈ పుణ్యక్షేత్రం నీడలో జరుగుతున్న నేరాలు సమాజాన్ని కలచివేస్తున్నాయి. యువతులు, స్థానిక మహిళలు అత్యాచారానికి గురై, ఆ తర్వాత హత్య చేయబడి, ఆధారాలను దాచిపెట్టే క్రూరత్వం ఈ కేసులో బహిర్గతమైంది.ఈ కేసు బయటకు రావడానికి కారణం ఒక మాజీ పారిశుద్ధ్య కార్మికుడి ధైర్యం. అతని ఫిర్యాదు దర్యాప్తును ప్రారంభించింది, దీనితో ధర్మస్థలలో దాగిన భయంకర నిజాలు బహిర్గతమయ్యాయి. ధర్మస్థల కేసు సమాజంలో మహిళల భద్రతపై మరోసారి ప్రశ్నలు లేవనెత్తింది. పుణ్యక్షేత్రాల వంటి 'పవిత్ర' ప్రదేశాల్లో కూడా ఇటువంటి నేరాలు జరగడం రక్షణలో లోపాలను బట్టబయలు చేస్తుంది.

## విశాఖకు మరో ఐదు ఐటీ కంపెనీలు

విశాఖపట్టణం, ఆగస్టు 4, ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు మరో ఐదు ఐటీ కంపెనీలు ముందుకు వచ్చాయి. ఈ నేపథ్యంలో విశాఖపట్నంలో ప్రభుత్వం వీటికి భూములు కేటాయించింది. ఐదు కంపెనీలు కలిపి రూ. 19 వేలకు పైచిలుకు పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ పెట్టుబడుల ద్వారా సుమారుగా 50 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయని అధికారులు చెప్తున్నారు. ఐదు ఐటీ సంస్థలు కూడా విశాఖ కేంద్రంగా పెట్టుబడులు పెడుతున్నాయి. మరోవైపు ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో ఐదు ఐటీ కంపెనీలు రానున్నాయి. ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ఏపీ ఆర్థిక రాజధాని విశాఖపట్నంలో టీసీఎస్, కాగ్నిజెంట్ క్యాంపస్‌లు ఏర్పాటు చేయనున్నాయి. తాజాగా మరో ఐదు ఐటీ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ ఐదు కంపెనీలు కూడా విశాఖపట్నంలోనే పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపించగా.. తాజాగా వీటికి ఏపీ ప్రభుత్వం భూములు కేటాయించింది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రమోషన్స్ బోర్డు లో తీసుకున్న నిర్ణయం మేరకు ఐదు ఐటీ కంపెనీలకు భూములు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖపట్నంలో ఈ ఐదు కంపెనీలు కలిపి రూ. 19,223 కోట్లు పెట్టుబడులు పెట్టనుండగా.. సుమారుగా 50 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కలగనున్నట్లు అధికారులు చెప్తున్నారు.సిఫీ ఇన్ఫినిటీ స్ప్రెషెస్ లిమిటెడ్ అనే సంస్థ విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. రూ. 15,226 కోట్లతో ఈ డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. ఈ నేపథ్యంలో పరదేశీపాలెంలో సిఫీ సంస్థకు ఎకరా 50 లక్షల రూపాయల చొప్పున 25 ఎకరాలు కేటాయించారు. అలాగే మధురవాడ ఐటీ సెజ్‌లో ఎకరా కోటి రూపాయల చొప్పున 3.6 ఎకరాలు కేటాయించారు. ఈ పెట్టుబడుల ద్వారా 600 మందికి ఉపాధి దక్కనుంది. ఇక సత్వ డెవలపర్స్ అనే సంస్థ విశాఖలో రూ. 1500 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. ఈ నేపథ్యంలో మధురవాడలో ఎకరా కోటిన్నర చొప్పున 30 ఎకరాలు కేటాయించారు. సత్వ పెట్టుబడులతో సుమారుగా 25 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ వేయి కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ఈ నేపథ్యంలో విశాఖపట్నం ఐటీ సెజ్‌లో ఎకరా 99 పైసల చొప్పున 10.29 ఎకరాల భూమిని కేటాయించారు. ఈ పెట్టుబడులతో పదివేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.పేనమ్ పీపుల్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థకు మధురవాడలోని హిల్-2లో 45 సెంట్లు, రుషికొండ ఐటీ పార్క్‌లో 4 ఎకరాలు మొత్తంగా ఎకరా రూ. 4.05 కోట్లతో 4.45 ఎకరాలు కేటాయించారు.పేనమ్ పీపుల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ. 207.5 కోట్ల పెట్టుబడి పెడుతోంది. దీనిద్వారా 2,500 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. ఇక బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు ఎండాడ వద్ద ఎకరా రూ. 1.5 కోట్ల ధరతో 10 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. బీవీఎం ఎనర్జీ సంస్థ రూ. 1,250 కోట్ల పెట్టుబడితో 15000 మందికి ఉపాధి అవకాశాలు కల్పించనుంది.

## సోఫా దుకాణంలో అగ్ని ప్రమాదం

ఏలూరు నగరంలోని కొత్తపేట సమీపంలో వీనస్ బెడ్స్ అండ్ సోఫా వర్క్స్ షోరూం లో సోమవారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఫైర్ సిబ్బంది మంటలను అదుపు ల చేసేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నప్పటికీ చాలా సేపటివరకు మంటలు అదుపులోకి రాలేదు. ఇండ్ల మధ్యలో ఈ దుకాణం ఉండటంతో మంటలు ఎగసిపడుతూ పక్క ఇండ్లకు వ్యాప్తి చెందాయి. న్నాయి. దీంతో టూ టౌన్ సీఐ అశోక్ కుమార్ పక్కనే ఉన్న గోడలను ఎక్కి ప్రజలను అప్రమత్తం చేసారు.

# ప్రభుత్వం,నేత కార్మికులను మోసం చేసిన ఐదుగురు పై కేసులు



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు 4 (ప్రజాబలం ప్రతినిధి)**ప్రభుత్వం,నేత కార్మికులను మోసం చేసిన కేసులో ఐదుగురు వ్యక్తులకు మూడు సంవత్సరాల జైలు శిక్షతోపాటు ఒక్కొక్కరికి 5000 రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమ స్థాయి న్యాయమూర్తి ప్రవీణ్ సోమవారం తీర్పు వెల్లడించినట్లు సిరిసిల్ల పట్టణ సిఐ కృష్ణ తెలిపినారు.ఈమేరకు సీఐ మాట్లాడుతు.. ప్రభుత్వం సిరిసిల్లలో ఉన్న నేత కార్మికులకు పని కల్పించి ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో సిరిసిల్లలో ఉన్న మ్యూచవల్లి ఆడెడ్ కోఆపరేటివ్ సొసైటీలో ఉన్న కార్మికులతో మాత్రమే బట్టలను తయారు చేయించి దాన్ని ప్రభుత్వం నిబంధనలో ప్రకారం కొనుగోలు చేయాలి దానిలో భాగంగా సిరిసిల్లలో ఉన్న జాగృతి మ్యాక్ సొసైటీ ముఖ్య సభ్యులు ఆగు కొండబత్తిని మల్లేశం (అధ్యక్షులు) బొల్లబత్తి లక్ష్మీనారాయణ (ఉపాధ్యక్షులు) కట్ల శ్రీనివాస్( కార్యదర్శి) చింతకింది సత్యం( డైరెక్టర్ ) ,బొడ్డు గోపాల్( డైరెక్టర్లు ) జెబి నగర్ సిరిసిల్ల అనువారు ప్రభుత్వ0, నేత కార్మికులను మోసం చేసి అధిక లాభాలు పొందాలని ఉద్దేశంతో వారు నేత కార్మికులలో బట్టలను నియమించకుండా బయట నుండి బట్టలను కొనుగోలు చేసి ప్రభుత్వంకు అమ్ముచున్నారు.దీనిలో భాగంగా వారు బట్టలను వ్యవసాయం మార్కెట్ కమిటీ ఇందిరానగర్ సిరిసిల్ల గోదాంకు తీసుకురాగా టెక్స్టైల్ డిపార్ట్మెంట్ కి సంబంధించిన సాంకేతిక అధికారులు పక్కకు పెట్టిగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు టెక్స్టైల్ పవర్ డిపార్ట్మెంట్లో ఏ.డి. పని చేస్తున్నా అశోక్ రావు తనిఖీ చేసి తేదీ 29.05.2017 రోజున సుమారుగా 13 లక్షల సరుకును సీజ్ చేసి జాగృతి మ్యాక్స్ సొసైటీ సభ్యులు కొండబత్తిని మల్లేశం బొల్లాబత్తిని లక్ష్మీనారాయణ, కట్ల శ్రీనివాస్ ,చింతకింది సత్యం , బొడ్డు గోపాలు అధిక లాభాలు పొందాలని ఉద్దేశంతో ప్రభుత్వం , నేత కార్మికులను మోసం చేయగా వీరిపై అశోక్ రావు సిరిసిల్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్.ఐ మాచినేని రవి కేసు నమోదు చేసి విచారణ అనంతరం విచారణ అధికారి అయిన శేఖర్ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసినాడు.%జమీ% .ఆర్ ఎస్ ఐ శ్రావణ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ వేముల నరేష్ పదిమంది (10)సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టినారు ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ చలుమూల సందీప్ వాదించగా కేసు పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి ప్రవీణ్ నేరస్తులు ఆయన కొండబత్తిని మల్లేశం, బల్లబత్తిని లక్ష్మీనారాయణ ,కట్ల శ్రీనివాస్,చింతకింది సత్యం, బొడ్డు గోపాల్ లకు మూడు సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్షతోపాటు ఒక్కొక్కరికి 5000 రూపాయల జరిమానా మొత్తం (25000) విధించడం జరిగింది అని సిరిసిల్ల పట్టణ సీఐ కృష్ణ తెలిపినారు

# ఘనంగా కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్ జన్మదిన వేడుకలు



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 4** కరీంనగర్ జిల్లా డిసిసి బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ జన్మదిన వేడుకలు జమ్మికుంట పట్టణం తోపాటు ఇల్లంతకుంట మండల కేంద్రంలో యూత్ నాయకులు అట్టహాసంగా నిర్వహించారు. పట్టణంలోని శివాలయంలో అన్నదానం నిర్వహించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు అనంతరం గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు జెకె జానీ అఖిల్ గౌడ్ కొమ్ము నరేష్ మాట్లాడుతూ, మండలంలోని



విలాసాగర్ గ్రామంలో ఒక రైతు కుటుంబంలో జన్మించిన రమేష్ తన రాజకీయ ప్రస్తానాన్ని అప్పటి మాజీ మంత్రి టిడిపి నేత ముద్దసాని దామోదర్ రెడ్డి హయాంలో రాజకీయాల్లోకి వచ్చాడని తెలిపారు.అప్పటినుండి తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టిన రమేష్ అతి చిన్న వయసులోనే విలాసాగర్ గ్రామ సర్పంచ్ గా గెలిచి తన సేవలను అందించారు. అనంతరం తెలంగాణ ఉద్యమ సమయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరి జమ్మికుంట మండల అధ్యక్షుడిగా పనిచేస్తూనే జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నియమితులై రైతులకు కార్మికులకు తన సేవలను అందించి మంచి పేరు తెచ్చుకున్నారని తెలిపారు. అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ గా తన సేవలను అందిస్తూ వస్తున్నారని రాబోయే రోజుల్లో రమేష్ మరిన్ని ఉన్నతమైన పదవులు పొంది ముందుకు సాగాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. నిస్వార్థ సేవకుడిగా పేరుపొందిన రమేష్ అన్ని తరాల వారితో అన్ని వర్గాల వారితో సత్సంబంధాలు కలిగి ఉన్నాడని అన్నా అని పిలిస్తే పలికే మనస్తత్వం రమేష్ కు ఉన్నదని వారు అన్నారు. భవిష్యత్తులో పింగిలి రమేష్ కు అండగా నిలబడి వారి రాజకీయ ప్రయాణంలో అండగా నిలుస్తామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి అనిల్ వజపల్లి రాజు అర్జున్ ఎం రవీందర్రావు తో పాటు సుమారు వందమంది కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# పులివెందుల నీదా...నాదా

కడప, ఆగస్టు 4, పులివెందులలో పొలిటికల్ హీట్ పెరిగింది. పులివెందుల జడ్పీటీసీ ఎన్నికలో గెలుపు కోసం టీడీపీ, వైసీపీలు ప్రయత్నిస్తున్నాయి. జడ్పీటీసీ సభ్యుడి ఆకస్మిక మరణంతో పులివెందులలో ఉపఎన్నిక జరగనుంది. ఇప్పటికే ప్రధాన పార్టీలైన తెలుగుదేశం పార్టీ వైసీపీలు నామినేషన్లు దాఖలు చేశాయి. ఒక్కొక్క పార్టీ నుంచి రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ నెల 5వ తేదీ లోపు బీఫారాలు అభ్యర్థులకు పార్టీ అధినాయకత్వాలు అందచేయాల్సి ఉంది. ఆరో తేదీ నుంచి పార్టీలు ఎన్నికల ప్రచారం చేయడానికి వీలుంటుంది. ఈ నెల 12వ తేదీన ఎన్నిక జరగనుంది. అయితే రెండు పార్టీలు ముఖాముఖి తలపడుతుండంతో పోటీ ఆసక్తికరంగా మారింది. వైసీపీ పులివెందుల జడ్పీటీసీ టిక్కెట్ ను మహేశ్వర్ రెడ్డి కుటుంబానికి ప్రకటించింది. ప్రధానంగా మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత జగన్ ఇలాకా కావడంతో పాటు సొంత నియోజకవర్గం అవ్వడంతో ఈ ఎన్నిక రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఖచ్చితంగా తమ అభ్యర్థి గెలుస్తారని వైసీపీ ధీమాగా ఉంది. జగన్ ఇమేజ్ దెబ్బతినకుండా ఉండాలంటే పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో ఖచ్చితంగా వైసీపీ గెలవాల్సి ఉంటుంది. అందుకే వైసీపీ నేతలు శక్తికి మించి పోరాడుతున్నారు. ప్రతిపక్షంలో ఉండి తమ స్థానాన్ని తాము నిలబెట్టుకునేందుకు వైసీపీ తీవ్రంగా శ్రమిస్తుంది. జగన్ నేరుగా ప్రచారం పాల్గొనకపోయినా నాయకులను ఎప్పటికప్పుడు బెంగళూరు నుంచి అప్రమత్తం చేస్తున్నారు.. మరొక వైపు అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ఈ ఎన్నికల్లో గెలిచి జగన్ పై మానసికంగా వత్తిడి తేవాలని తీవ్రంగా ప్రయత్నిస్తుంది. గతంలో కుప్పం నియోకవర్గంలో తమ పార్టీని ఓడించి సంబరాలు చేసుకున్నట్లుగానే ఈసారి పులివెందులలో తమ సత్తా చూపాలని పసుపు పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారు. దీంతో అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి సతీమణి లతా రెడ్డిని పోటీకి దించింది. లతారెడ్డితోపాటు బీటెక్ రవి తమ్ముడు జయభరత్ రెడ్డి కూడా నామినేషన్ దాఖలు చేశారు. జడ్పీటీసీ ఎన్నికను సవాలుగా వైసీపీ నేత సతీష్ రెడ్డి తీసుకున్నారు. బీటెక్ రవి గెలిచి తీరాలని తీవ్ర ప్రయత్నమే చేస్తున్నారు. దీంతో పులివెందులలో రాజకీయం వేడెక్కింది.పులివెందులలో పార్టీకున్న పట్టుతో పాటు వైసీపీ సెంటిమెంట్ అస్త్రాన్ని ఉపయోగిస్తుంది. జడ్పీటీసీ మరణించినా పోటీకి దింపడంతో పాటు వారి కుటుంబానికే సీటు ఇవ్వడంతో జనం సెంటిమెంట్ కు పడిపోతారని వైసీపీ ఆలోచిస్తుంది. అధికారంలో ఉండటంతో తమకు అడ్వాంటేజీగా అవుతుందని భావిస్తున్నారు.

అస్త్రశస్త్రాలను ఉపయోగిస్తుంది. ఎలాగైనా గెలిచి తీరాలని భావిస్తుంది. జగన్ పై ఆధిపత్యాన్ని తెచ్చుకోవాలన్నా, ఏపీ ప్రభుత్వంపై జగన్ చేసే విమర్శలకు చెక్ పెట్టాలనుకున్నా ఖచ్చితంగా గెలిచి తీరాల్సిన విషయం. అందుకే ఈ ఎన్నికల్లో టీడీపీ పై చేయి సాధించి జగన్ పై కక్ష తీర్చుకోవాలనుకుంటుంది. దీంతో వైఎస్ జగన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గంలో రెండు పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఏం జరుగుతుందని రాష్ట్రం మొత్తం ఆసక్తిగా చూస్తుంది.

# మహీంద్రా యూనివర్సిటీలో ఘనంగా స్నాతకోత్సవం: 950 మందికి డిగ్రీలు ప్రదానం

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్



**కూకట్పల్లి (ప్రజబలం) ఆగస్టు 04 :**హైదరాబాద్‌లోని మహీంద్రా యూనివర్సిటీలో నాలుగో వార్షిక స్నాతకోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. బహదూర్‌పల్లిలోని క్యాంపస్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన 950 మంది విద్యార్థులు డిగ్రీలు అందుకున్నారు. ఇందులో 13 మంది పీహెచ్‌డీ స్కాలర్‌లు కూడా ఉన్నారు. ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, లా, విద్య విభాగాల నుంచి గ్రాడ్యుయేట్ అయిన విద్యార్థులకు ఈ డిగ్రీలను ప్రదానం చేశారు. ఈ వేడుకలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 21 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ అందజేశారు. ముఖ్యంగా, కంప్యూటర్ ఎయిడెడ్ స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ విభాగంలో శరత్ చంద్ర 10.0 సీజీపీఏతో, అలాగే ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజనీరింగ్ విభాగంలో సోడాదశి రాహుల్ 9.82 సీజీపీఏతో బంగారు పతకాలు సాధించి సత్తా చాటారు. ఈ ఏడాది ఎంబీఏ, ఎల్.ఎల్.బి, ఎం.ఏ, బీటెక్ నానోటెక్నాలజీ కోర్సులకు ఇది మొదటి స్నాతకోత్సవం కావడం విశేషం ఈ కార్యక్రమానికి మహీంద్రా గ్రూప్ చైర్మన్, మహీంద్రా యూనివర్సిటీ ఛాన్సలర్ ఆనంద్ మహీంద్రా అధ్యక్షత వహించాగా డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ కో-చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జి.వి. ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టెక్ మహీంద్రా సీఈఓ %డ% ఎండీ మోహిత్ జోషి విచ్చేశారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ యాజులు మెదురి, అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన వైస్ ఛాన్సలర్ యాజులు మెదురి, విద్యార్థులు తమ రంగాల్లో అర్థవంతమైన కృషి చేసేలా తీర్చిదిద్దడమే యూనివర్సిటీ లక్ష్యమని తెలిపారు. అలాగే, గత విద్యా సంవత్సరంలో యూనివర్సిటీ సాధించిన విజయాలను కూడా వివరించారు. ముఖ్య అతిథి జి.వి. ప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థులు నిరంతరం నేర్చుకోవాలని, సహకారంతో పని చేస్తూ కొత్త ఆలోచనలకు స్వాగతం పలకాలని సూచించారు. సవాళ్లను ఎదుర్కొనేందుకు అనుభవం, పరిశోధన ఎంత ముఖ్యమో ఆయన వివరించారు. ఛాన్సలర్ ఆనంద్ మహీంద్రా మాట్లాడుతూ, మెరుగైన ప్రపంచాన్ని నిర్మించే ప్రపంచ పౌరులను తయారు చేయడమే తమ విశ్వవిద్యాలయం లక్ష్యమని చెప్పారు. సుస్థిరమైన, సమ్మిళిత వ్యవస్థలను రూపొందించడానికి విద్యార్థులు తమ విజ్ఞానాన్ని ఉపయోగించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తును తీర్చిదిద్దడంలో బాధ్యత, నమ్మకం, చర్య ప్రాముఖ్యత గురించి ఆయన వివరించారు. మోహిత్ జోషి మాట్లాడుతూ, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యావిధానాన్ని రూపొందించడంలో మహీంద్రా యూనివర్సిటీ ముందుందని ప్రశంసించారు.ఇండస్ట్రీ-అకాడెమియా సహకారం ద్వారా విద్యార్థులను భవిష్యత్ అవసరాలకు సిద్ధం చేయాలని ఆయన అన్నారు.

# పల్లె నిజామాబాద్ శివారులో ఇద్దరు గొర్రెల దొంగల అరెస్ట్.

## కొనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి, పోలీస్ సిబ్బందిని అభినందించిన సీఐ వెంకటేశ్వర్లు.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, కోనరావుపేట, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం పల్లె నిజామాబాద్ గ్రామ శివారులో గొర్రెల దొంగతనం చేసే నిందితులను పోలీసులు పట్టుకోవడంలో కీలకపాత్ర పోషించారు. సోమవారం రోజు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో కొనరావుపేట పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ కే. ప్రశాంత్ రెడ్డి తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, బెజ్జంకి మండలం కల్లేపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు బండి అశోక్, కెంగర్ల చందు అను ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా ఫ్యాషన్ ప్రో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న విషయాన్ని గమనించి వారిని అదుపులోకి తీసుకున్నారు.

విచారణలో వారు ఇటీవల ఇల్లంతకుంట, చందుర్తి మరియు కొనరో పేట పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడ్డట్లు ఒప్పుకున్నారు. వారి వద్ద నుండి రెండు గొర్రెలు, రెండు గొర్రె పిల్లలు, ఒక పొట్టేలు మరియు వారు ఉపయోగిస్తున్న ద్విచక్ర వాహనం నెంబర్ ( ఏపీ 10 ఏ ఎస్ 29 10 )ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దొంగతనానికి గురి అయిన మొత్తం విలువ సుమారు రూపాయలు48,000/- గా అంచనా వేశారు. అలాగే మిగిలిన గొర్రెలను పత్రి నరసింహులు అనే వ్యక్తికి రూపాయలు 50,000/- కు అమ్మి, ఆ డబ్బును స్వార్థ ప్రయోజనాల కోసం ఖర్చు చేస్తామని నిందితులు వెల్లడించారు. ఈ దొంగతనం కేసు చేదనలో చురుకుదనాన్ని ప్రదర్శించిన ఎస్సై ప్రశాంత్ రెడ్డి తో పాటు, పోలీస్ కానిస్టేబుల్లు రవి, విశాల్, జగన్ లను చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందించారు.

# ఆ నలుగురు చుట్టే రాజకీయమంతా

తిరుపతి, ఆగస్టు4, ఏపీలో కుల రాజకీయాలు అధికం. ఫలానా కులం ఫలానా పార్టీకి అనుకూలం అని చెప్పడమే కాదు.. తాము అభిమానించే రాజకీయ పార్టీ అధికారంలోకి రావాలని బలంగా కోరుకుంటారు. అవసరం అనుకుంటే తామే రంగంలోకి దిగుతారు. ప్రపంచం నలుమూలల నుంచి తమ కులం కోసం ఏపీకి వస్తుంటారు. అంతలా మారింది ఏపీలో కుల రాజకీయం. 2024 ఎన్నికల్లో టిడిపి కోసం రంగంలోకి దిగింది కమ్మ సామాజిక వర్గం. అంతకుముందు ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం రంగంలోకి దిగింది రెడ్డి సామాజిక వర్గం. 2024 ఎన్నికల్లో జనసేన కోసం రంగంలోకి దిగింది కాపు సామాజిక వర్గం. ఇలా ప్రధాన సామాజిక వర్గాలు పార్టీల వారీగా విడిపోయాయి. అయితే రెడ్డి సామాజిక వర్గం విషయంలో మాత్రం చాలా మార్పు కనిపించింది. ముఖ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విషయంలో ఆ సామాజిక వర్గం ఆలోచన మారింది.2019 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్పార్టీ అధికారంలోకి రావాలని రెడ్డి సామాజిక వర్గం బలంగా కోరుకుంది. ఎంతలా అంటే ఆ సామాజిక వర్గం అహోరాత్రులు శ్రమించింది. ప్రత్యర్థి పార్టీలో రెడ్డి సామాజిక వర్గం సైలెంట్ అయ్యేలా చేసింది. ఆర్థికంగా కూడా వెన్నుదన్నుగా నిలిచింది. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం తమను ఏమీ చేయలేదన్న భావన ఆ సామాజిక వర్గంలో ఏర్పడింది. ప్రత్యేకంగా ఒనగూరే ప్రయోజనాలు లేకుండా పోయాయన్న ఆవేదన వారిలో ఉండిపోయింది. అదే 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని దారుణంగా దెబ్బతీసింది. అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రెడ్డి సామాజిక వర్గం విషయంలో ఒక రకమైన మార్పు కనిపిస్తోంది. వివిధ రంగాల్లో ఉన్న రెడ్డి సామాజిక వర్గం వారి జోలికి వెళ్లకుండా.. వారి ఆర్థిక ప్రయోజనాలకు భంగం కలిగించకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్న టాక్ వినిపిస్తోంది. దీంతో వైసీపీ దగ్గర ఉన్న ఆ కొద్ది రెడ్డి సామాజిక వర్గం కూడా ఇప్పుడు పూర్తిగా సైలెంట్ అయిపోయినట్లు తెలుస్తోంది.ఐదేళ్లపాటు ఆ నలుగురు మాత్రమే లబ్ధి పొందారు అన్న విమర్శ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉంది. మిగతా సామాజిక వర్గం వారి విషయంలో అనేక రకాలుగా ఇబ్బందులు ఉన్నాయి. ముఖ్యంగా వారికి ఎటువంటి ఆర్థిక చేయూతలేదు. మరోవైపు మద్యం కుంభకోణం కేసు చూస్తుంటే ఆ స్థాయిలో లబ్ధి పొందారా.. ఆ నలుగురు సైతం జగన్మోహన్ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారే. అయితే ఇప్పుడు ఆ నలుగురి కోసం రెడ్డి సామాజిక వర్గాన్ని కూడదీసే ప్రయత్నం చేశారు సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. రెడ్డి సామాజిక వర్గానికి అన్యాయం జరుగుతోందని.. సంఘటితం చేసే ప్రయత్నం చేశారు. కానీ రెడ్డి సామాజిక వర్గం నుంచి ఆశించిన స్థాయిలో సహకారం మాత్రం దక్కడం లేదు. ఆ స్థాయిలో మీరు ఆదాయం పొందితే.. మేం పోరాటం చేయాలా? మాకు ఒక్క రాజకీయ ప్రయోజనం అయినా చేకూర్చారా? అంటూ వారంతా నిలదీస్తున్నట్లు తెలుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో చాలామంది రెడ్డి సామాజిక వర్గం నేతలకు సరైన ప్రాధాన్యం దక్కలేదు. ఆపై వివిధ రంగాల్లో ఉన్న వారికి సైతం ప్రభుత్వం నుంచి మొండి చేయి తగిలింది. మద్యం వ్యాపారం చేసుకుందామంటే ప్రభుత్వ పాలసీని మార్చేశారు. ప్రభుత్వమే నేరుగా నడుపుకునేలా చేశారు. అందులో కూడా ఆ నలుగురే లబ్ధి పొందారు. ఇసుక, మైనింగ్ గురించి చెప్పనవసరం లేదు. అందులో కూడా ఒకరిద్దరు మాత్రమే లబ్ధి పొందారు. పోనీ ప్రభుత్వ నిర్మాణాలకు సంబంధించి కాంట్రాక్టు దక్కించుకుంటే బిల్లులు చేయలేదు. ఇలా అన్నింట తమకు అన్యాయం జరిగిందన్న ఆవేదన రెడ్డి సామాజిక వర్గంలో ఉంది. అందుకే ఇప్పుడు వారు ముందుకు

# భూ ప్రపంచం ఉన్నంత వరకు అంబేద్కర్ ఉంటారు

## చెడు వ్యసనాల బారిన పడవద్దు,రాజ్యాంగం తీసివేయడానికి కుట్ర
## రాజ్యాంగ పరిరక్షణకు బడుగుబలహీన వర్గాలంతా ఏకం కావాలి

**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జూలై 04( ప్రజా బలం )** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం పట్లూరులో ఆదివారంఅంబేద్కర్ విగ్రహా ని ఆవిష్కరించిన: స్పీకర్ గడ్డంప్రసాద్ కుమార్,ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఉస్మానియా ప్రిన్సిపాల్ కాసిం.యువత సోషల్ మీడియా లో గంటల తరబడి కాలక్షేపం చేస్తూ ఫేస్ బుక్ ఇంస్టాగ్రామ్ ,వాట్స్ ప్ కు బానిసలై విలువైన కాలాన్ని వృధా చేస్తున్నారని, సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండాలని తెలిపారు,భారత రాజ్యాంగ నిర్మాణం బాబా సాహెబ్ అంబేద్కర్ గ్రంథాల ద్వారా సత్యంతెలుసుకోవాలని అన్నారు రాజ్యాంగం గురించి తెలుసుకోకుండా మనం ఇలా కాలాన్ని వృధా చేసుకుంటూ జీవితాలను నాశనం చేసుకుంటున్నామని అంబేద్కర్ యొక్క జీవిత సారాంశాన్ని చదివి సమాజంలో పేరు ప్రతిష్టలు ప్రతి ఒక్కరు తెచ్చుకోవాలని తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ప్రొఫెసర్ కాసిం లు పేర్కొన్నారు,మండలంలోని పట్లూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్రంలో మూడోవ అతి పెద్ద ఎత్తైన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఏంఎల్సి అద్దంకి దయాకర్,ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ ప్రిన్సిపాల్ ప్రొపేసర్ సి.కాశీం లతో కలిసి ఆవిష్కరించారు,గ్రామంలోని ప్రధాన చౌరస్తా వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీగా విగ్రహం వద్దకు చేరుకున్నారు,అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాజ్యాంగ ప్రదాత, దళిత, గిరిజన,బడుగు బలహీన వర్గాల ఆత్మబంధువు, భారతరత్న డాక్టర్ భీం రావు అంబెడ్కర్ విగ్రహం ఆవిష్కరణ చేయడం అభినందనీయం అన్నారు,అంబేద్కర్ గారు ఒక చరిత్ర కాదు నేటి వాస్తవానికి ప్రతీక అని దేశంలోని కోట్లాది మంది దళిత, గిరిజనులు, బలహీన వర్గాల ప్రజలు తలేత్తుకుని బ్రతుకు తున్నారు అంటే ఆ దైర్యం పేరు అంబేద్కర్ అన్నారు,విద్యా, ఉద్యోగాలు,రాజకీయ, సామాజిక రంగాలలో తమ వాటాను పొందుతూ, ప్రజాప్రతినిధులు అవుతున్నారు,అంటే దానికి కారణం అంబేద్కర్ నీ తాను పడిన కష్టాలు, తాను అనుభవించిన బాధలను భవిష్యత్తులో తన జాతి పడకూడదని అంబేద్కర్ రిజర్వేషన్లు అనే బ్రహ్మాస్త్రాన్ని మనకు ఇచ్చా రాన్నరు.అంబెద్కర్ దారి చూపించారు,

ఆ దారిలో నడిచి మనం ఉన్నత స్థానాలను అందుకోవాల నీ తెలిపారు.అంబెద్కర్ వ్యక్తి గా కాదు ఒక శక్తిగా మనందరి శరీరాలలో ప్రవహిస్తున్నార నీ ఈ భూ ప్రపంచం ఉన్నంత వరకు అంబేద్కర్ గపేరు ఉంటుంద నీ తెలిపారు.ఢిల్లీ నుండి గల్లీ వరకు పార్లమెంట్ నుండి గ్రామ పంచాయతీ ల వరకు ప్రజాస్వామ్య పద్దతిలో పరిపాలన సజావుగా జరుగుతున్నది అంటే దానికి కారణం అంబేద్కర్ గారు రూపకల్పన చేసిన రాజ్యాంగమే కారణమన్నారు,అంబెద్కర్ ఒక కులానికో, మతానికో సంబంధించిన వారు కాదు, వారు ఈ దేశ ప్రజల ఆస్థి అని తెలంగాణ గడ్డపై ప్రజాప్రభుత్వం ఉన్నంత కాలం దళిత, గిరిజన, బహుజన వర్గాలకు ఏ లోటూ ఉండద న్నారు. అంబేద్కర్ ఆలోచనకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారు.దేశ చరిత్రలోనే మొదటిసారిగా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ అని అదే విధంగా బిసి లకు 42 శాతం రిజర్వేషన్లను సాదించడానికి గల్లి నుండి ఢిల్లీ వరకు పోరాటాలను చేస్తుంద న్నారు. ఎస్సీ ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్ లో 40 ల 232 కోట్ల రూపాయలను కేటాయించింద నీ తెలిపారు,దళిత, గిరిజన, బీసీ బిడ్డలకు సంబంధించిన సంక్షేమ హాస్టల్ లో గతంలో ఎప్పుడూ లేని విదంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 200 శాతం కాస్మొటిక్, 40 శాతం మెస్ చార్జీలను పెంచింద న్నారు.రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తున్నారు,దీనితో పేద దళిత,గిరిజన, బీసీ వర్గాల పిల్లలకు మేలు జరుగుతుంద నీ



తెలిపారు రాజ్యాంగం కింద మనం ఎలా స్వేచ్ఛగా బతుకున్నామో,బాబా సాహెబ్ అంబెద్కర్ గారు కల్పించిన రిజర్వేషన్లతో మనం ఎలా లబ్ది పొందుతున్నామో భవిష్యత్తు తరాలకు కూడా తెలపాల న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు గూడెం రాములు యాదవ్, రాచన్న అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పృథ్వి నందు ప్రకాష్ గ్రామస్థులు,మహిళలు పెద్దలు సీనియర్ నాయకులుయుకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మందమర్రికి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 4** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు మంగళవారం మందమర్రిలో పర్యటిస్తున్నట్లు బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్లు గౌడ్ తెలిపారు. సోమవారం మందమర్రి పట్టణంలోని బిఎంస్ కార్యాలయంలో మందమర్రి పట్టణం, రూరల్, క్యాతనపల్లి ముఖ్య నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు పర్యటన సందర్భంగా ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు మంచిర్యాల జిల్లాలో చేస్తున్న పర్యటనను విజయవంతం చేయాలన్నారు. మండలంలో ఉన్న కార్మిక, కర్షక, అన్ని వర్గాల ప్రజలు సమావేశానికి హాజరుకావాలని కోరారు. ఈసమావేశంలో బిజెపి జిల్లా నాయకులు దుర్గం అశోక్, అందుగుల శ్రీనివాస్, డివి దీక్షితులు, రోడ్డమోహన్, మల్యాల రాయమల్లు, దేవరనేని సంజీవరావు, జనార్ధన్, దన్ సింగ్, బంగారు వేణు, బొడ్ల భూపతి, పట్టణ ప్రధాన కార్యదర్శి రంగు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఓదెలు, శనిగరపు శ్రీనివాస్, సత్యం, తుపాకుల శ్రీనివాస్, ఓం ప్రకాష్, యువ నాయకులు ధార రవి సాగర్, శేఖర్, శరత్, రాములు, శ్రవణ్ మహిళా నాయకురాలు లత,గంగ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు

# అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
### 189 దరఖాస్తుల రాక



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు -4 (ప్రజా బలం ప్రతినిధి)**ప్రజావాణి అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియం లో ప్రజల నుంచి కలెక్టర్ సోమవారం అర్జీలు స్వీకరించారు. మొత్తం 189 దరఖాస్తులు వచ్చాయి.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజావాణికి వచ్చే దరఖాస్తులు పెండింగ్ లో పెట్టవద్దని కలెక్టర్ ఆదేశించారు.

ఆయా శాఖలకు వచ్చిన దరఖాస్తుల వివరాలు. రెవెన్యూ శాఖకు 69, హౌసింగ్ శాఖకు 50, డీఆర్డీఓ 17, ఉపాధి కల్పన శాఖ, ఎస్డీసీకి ఎనిమిది చొప్పున, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా విద్యాధికారికి ఆరు చొప్పున, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయం, జిల్లా పంచాయతీ కార్యాలయానికి ఐదు చొప్పున, సెస్, జిల్లా వ్యవసాయ అధికారి, ఎస్పీ ఆఫీస్ కు మూడు చొప్పున, జీజీహెచ్, ఈఓ వేములవాడ రాజరాజేశ్వర ఆలయానికి రెండు చొప్పున, జిల్లా వైద్యాధికారి, ఎల్ డీ ఎం కు ఒకటి చొప్పున వచ్చాయి.

భూ సమస్యను వెంటనే పరిష్కరించాలి

భూ సమస్యను వెంటనే పరిష్కరించాలని సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లను కలెక్టర్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కొలకాని శంకరయ్య, లస్మయ్య ఇద్దరు అన్నదమ్ములకు చెందిన 28 గుంటల వారసత్వ భూమిని లస్మయ్య కొడుకు రవి.. శంకరయ్యకు తెలియకుండా 2016లో ధరణిలో పట్టా చేసుకున్నాడు. దీంతో శంకరయ్య గత ఏడాది కలెక్టర్ కు ప్రజావాణి లో ఫిర్యాదు చేశారు. వారసత్వ భూమిపై విచారణ చేసి ఇద్దరికీ సమానంగా పంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట తహసిల్దార్ క్షేత్రస్థాయిలో సర్వే చేసి నివేదికను సిరిసిల్ల ఆర్డీఓకు పంపగా, అక్కడ పెండింగ్ లో ఉంది. ఈ క్రమంలో తన భూ సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ కు సోమవారం ప్రజావాణిలో శంకరయ్య ఫిర్యాదు చేయగా, వెంటనే సిరిసిల్ల ఆర్డీఓను పిలిచి తానూ ఆదేశించినా భూ సమస్యను పరిష్కరించరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే భూ సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇక్కడ అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
### అంబేద్కర్ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు - 04 (ప్రజాబలం ప్రతినిధి)**జిల్లాలోని ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అర్బన్ పీ హెచ్ సీ లో సిబ్బంది హాజరు, ఓపీ, మందుల రిజిస్టర్, వ్యాక్సిన్ గది, మందులు ఇచ్చే గదిని, అందుబాటులో ఉన్న మందులను పరిశీలించారు. దవాఖానలో అందుతున్న వైద్య సేవలపై రోగుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. గర్భిణీలు అందరూ ప్రభుత్వ దవాఖానల్లో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలని, ఇక్కడ అందుతున్న సేవలు, వసతుల పై అవగాహన కల్పించాలని నిరంతరం పరీక్షలు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.సర్కార్ దవాఖానల్లోనే ప్రసవాలు చేసుకునేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై ఆసుపత్రికి వచ్చే వారికి వివరించాలని తెలిపారు.

# నాగుల మల్లయ్య పురస్కార అవార్డుల ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

### నాగుల మల్లయ్య ఆనాడు బీసీల కోసం కొట్లాడారు
### బీసీ రిజర్వేషన్లపై కేంద్రం పై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీ వెళ్తున్నాం
### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ,ఆగస్టు 4 (ప్రజాబలం ప్రతినిధి)** బీసీ రిజర్వేషన్ల పై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు డిల్లీలో కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు మూడు రోజుల పాటు వివిధ రూపాయల్లో విజ్ఞాపనలతో పాటు నిరసనగా తెలుపనున్నట్లు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సిరిసిల్లలో వెల్లడించారు.సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నాగుల మల్లయ్య స్మారక పురస్కార అవార్డును పొందిన చేనేత కళాకారుడు వెల్తి హరిప్రసాద్ కు అవార్డును ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందజేశారు.ప్రభుత్వ విప్ మాట్లాడుతూ నాగుల మల్లయ్య ఆనాటి కాలంలోనే బీసీల కోసం అనేక పోరాటాలు చేశారని బీసీలు రాజకీయంగా ఎదగాలని ఎన్నో కార్యక్రమాలు చేశారని అన్నారు.. గత 38 సంవత్సరాల నుండి వారిని స్మరించుకుంటూ వారి పేరు మీద వివిధ కళారంగాలలో ప్రావీణ్యం సాధించిన వారికి పురస్కారాలు అందజేయడం పట్ల వారి కుటుంబ సభ్యులను అభినందించారు..

బీసీ రిజర్వేషన్లపై రాష్ట్రంలో సై అంటూనే కేంద్రంలో నై అంటున్న బిజెపి నాయకుల వైఖరిపై మండిపడ్డారు. తెలంగాణలో రాజకీయ విద్యా ఉద్యోగ అవకాశాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని అసెంబ్లీలో ఆమోదింప చేసి నైన్త్ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగిందని కాలయాపన జరుగుతుండడంతో ఆర్డినెన్స్ తీసుకువచ్చిన ఆమోదింప చేయలేదని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 4** మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో బాధితురాలి కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్,
రాష్ట్ర నాయకులు సోతుకు సుదర్శన్
సేవాదళ్ జిల్లా అధ్యక్షులు ఎండి ఆఫీస్.
జిల్లా నాయకులు పైడిమల్ల నర్సింగ్,
కడారి జీవన్ కుమార్, సోతుకు ఉదయ్,
మాయ తిరుపతి
బుర్ర ఆంజనేయులు గౌడ్, గజ్జలి నరేష్,
ఎండి జలీల్, ఎండి ఖలీల్.
ఆడెపు వేణు లు పాల్గొన్నారు

# క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ జిల్లా కేంద్రంలో నూతన క్యాంప్ కార్యాలయాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించారు. దాదాపు 12 కోట్ల రూపాయల వ్యయంతో క్యాంప్ ఆఫీస్ సిద్ధమైంది. గతంలో క్లాక్ టవర్ సెంటర్లో పాత ఆర్ అండ్ బీ గెస్ట్ హౌజ్ ను, అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం.. ఎనిమిది కోట్లతో నూతన కార్యాలయానికి శ్రీకారం చుట్టింది. నల్లగొండ ఎమ్మెల్యేగా గా గెలిచిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రిగా బాధ్యతలు స్వీకరించాక.. పాత ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ను ఆర్ అండ్ బీ డిపార్ట్మెంట్ కు కేటాయించారు. ఇక.. క్లాక్ టవర్ సెంటర్లో ఉన్న ఆర్ అండ్ బీ గెస్ట్ హౌజ్ ను.. మంత్రి క్యాంప్ ఆఫీస్ గా నిర్మించారు.

# నల్గొండ ను విద్యా హబ్ గా తీర్చిదిద్దుతాము

**నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు రాష్ట్రంలోనే మొదటి స్కూల్ కావాలి**

**9 నెలల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలి**

**- రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.**





**నల్గొండ ప్రజాబలం ప్రతినిధి:** నల్గొండ జిల్లాను విద్యా హబ్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అన్ని వర్గాల విద్యార్థులకు ఉత్తమమైన చదువులను అందించాలన్న లక్ష్యంతో నల్గొండ జిల్లా కేంద్రంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల రాష్ట్రంలోనే మొదటిది కావాలన్నారు. 9 నెలల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు.

సోమవారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని గంధం వారి గూడెంలో 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులకు మంత్రి భూమి పూజ నిర్వహించారు.

నల్గొండ జిల్లాలోని విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి చేపట్టిన బృహత్తర పాఠశాల యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల అని, రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం 20,000 కోట్ల రూపాయలతో ఇలాంటి పాఠశాలలను డిజైన్ చేసి నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోనే నల్గొండ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల మొదటిదని ,ఇది రికార్డు కావాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ తో పోటీపడి ఈ పాఠశాల నిర్మాణాన్ని అంతకన్నా బాగా తీర్చిదిద్దాలని చెప్పారు. రెసిడెన్షియల్ పాఠశాల పక్కనే మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్ ఉన్నాయని, నల్గొండ లో అన్ని హంగులతో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉందని, నల్గొండ జిల్లాను విద్యా హబ్ గా మార్చడానికి కృషి చేస్తున్నామని, ఇందులో భాగంగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఇటీవలే ఎం ఫార్మసీ ,ఎల్ఎల్ బి కోర్సులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యా సంస్థలను ఏర్పాటు చేసి ఎడ్యుకేషన్ హాబ్ గా తీర్చిదిద్దుతామన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, విద్యార్థులు చదువుపైనే దృష్టి సారించాలని, మధ్యలో బడి మానివేయవద్దని అన్నారు. రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో విద్యనభ్యసిస్తున్నారని, వారందరినీ ఇలాంటి ఉత్తమమైన పాఠశాలల్లో చదివించి వారికి ఇక్కడే ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని,విద్య ,ఉపాధిలో తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ స్థానంలోనిలిపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంతున్నదని తెలిపారు. ప్రస్తుతం నల్గొండలో బాలికలకు ఉద్దేశించి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల మంజూరు కాగా,

బాలురకు కూడా ఇలాంటి పాఠశాల నిర్మాణానికిచర్యలుతీసుకుంటామన్నారు.

నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో కూడా త్వరలోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులకు భూమి పూజ చేయనున్నట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను 25 ఎకరాలలో నిర్మించనున్నామని, ఈ పాఠశాలలో మంచి ఫ్యాకల్టీ తో పాటు, అన్ని వెసులుబాట్లు ఉంటాయని, పాఠశాల భవనాలు నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసేందుకు అడ్వాన్స్ గా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. నాగార్జునసాగర్ నియోజకవర్గానికి సంబంధించిన యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలకు మంచి స్థలాన్ని గుర్తించడం జరిగిందని, త్వరలోనే అక్కడ శంకుస్థాపన పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ప్రొఫెషనల్ గా తయారవ్వడానికి అవకాశం ఉంటుందని, ఈ పాఠసాల విద్యార్థుల జీవితాల్లో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.టి జి ఈ డబ్ల్యు ఎం ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల ప్రసాద్, నల్గొండ లో నిర్మిస్తున్న యుంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల వివరాలను తెలియజేశారు.

అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్ నారాయణ అమిత్, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, విద్యాశాఖ అధికారి బిక్షపతి, టి జి ఈ డబ్ల్యు ఐ డి సి డి ఈ శైలజ,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మల మోహన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, ఈ కార్యక్రమానికి హాజరయ్యారు

# పీపుల్, విజన్, నేచర్, టెక్నాలజీ అంశాలకు పాలనలో ప్రాధాన్యత

*నాణ్యమైన జీవన ప్రమాణాల లక్ష్యంగా ప్రణాళికలు*

*ప్రతీ విభాగానికి ఓ ఇండికేటర్ ఉండాలి.. అప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలం*

*నీతి ఆయోగ్ తరహాలో ప్రణాళికా విభాగం డ్రైవ్ చేయాలి*

*ఆగస్టు 15 నుంచి ఆన్ లైన్లో 700 ప్రభుత్వ సేవలు*

*రాష్ట్ర స్థూల ఉత్పత్తిపై ప్రణాళికా శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు*



అమరావతి,ఆగస్టు 04: విజన్, పీపుల్, నేచర్, టెక్నాలజీలకు ప్రాధాన్యత ఇచ్చి పాలన చేస్తే అత్యుత్తమ ఫలితాలు వస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. నాణ్యమైన జీవన ప్రమాణాలను సాధించే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ పై ప్రణాళికా శాఖతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. తలసరి ఆదాయం పెంచడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలని సీఎం అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో తలసరి ఆదాయం రూ. 3,47,871 సాధించాలని, దానికి అనుగుణంగా 2029 నాటికి రూ. 5.42 లక్షలు తలసరి ఆదాయం వచ్చేలా లక్ష్యంగా పెట్టుకోవాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ”ప్రభుత్వ శాఖలు ఆయా రంగాల్లో ముందస్తు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలి. స్వల్ప, మధ్య, దీర్ఘ కాలిక లక్ష్యాలకు అనుగుణంగా విజన్ తో పనిచేయాలి. ప్రపంచం పోకడలను గమనిస్తూ అవకాశాలను అందుకోవాలి. ప్రజలను, సమాజాన్ని, కుటుంబాలను, వ్యక్తులను దృష్టిలో పెట్టుకుని కార్యక్రమాలు అమలు చేయాలి. ఫ్యామిలీ ఒక యూనిట్ గా తీసుకుని పథకాలు, కార్యక్రమాలు రూపొందించాలి... కనీస అవసరాలు అందించాలి. పథకాలతో పాటు వారి ఆదాయాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలి. పర్యావరణానికి మేలు చేసే విధంగా ప్రభుత్వ విధానాలు, ప్రజల ఆలోచనలు ఉండాలి. సహజ వనరులను రక్షించుకుంటూ ప్రకృతిని కాపాడుకోవాలి. ఒక పరిశ్రమలో తయారైన వేస్ట్ మరో పరిశ్రమకు ముడి సరుకు అయ్యేలా చేసి సర్క్యులర్ ఎకానమీకి నాంది పలకాలి. సహజ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలి. అత్యుత్తమ టెక్నాలజీని పాలనకు అనుసంధానించి మెరుగైన సేవలు అందించాలి. ఆరోగ్యం నుంచి వ్యవసాయం వరకు టెక్నాలజీని భాగస్వామి చెయ్యాలి. ప్రజల కోసం.. విజన్ రూపొందించుకుని పర్యావరణం దెబ్బతినకుండా చూసుకుంటూ టెక్నాలజీని అనుసుంధానం చేస్తూ పాలన సాగిస్తే మంచి ఫలితాలు వస్తాయి. అందుకే పీపుల్, విజన్, నేచర్, టెక్నాలజీ అంశాలకు పాలనలో ప్రాధాన్యం ఇస్తూ సమన్వయంతో పనిచేస్తే అత్యుత్తమ ఫలితాలు వస్తాయని ఆ దిశగా అధికారులు, ఆయా శాఖలు పనిచేయాలి.” అని సీఎం సూచించారు.

**ఉత్పత్తులకు విలువ జోడింపే కీలకం**

“వివిధ రంగాల్లో రోజువారీగా మారే పరిణామాలకు.. మార్పులకు అనుగుణంగా కార్యక్రమాలు ఉండాలి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న మార్పుల మేరకు ప్రణాళికలు రూపొందించుకోవాలి. మన ఉత్పత్తులకు విలువ జోడింపు అనేదే కీలకం. దాని ద్వారానే రాష్ట్ర స్థూల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుంది. మైనింగ్, వ్యవసాయ ఉత్పత్తుల్లో జీవీఏ ప్రధానమైన అంశం. జీఎస్డీపీ వృద్ధి అయితేనే ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించగలం. వివిధ రంగాల్లో ఉత్తమ ఫలితాలు వచ్చేలా కార్యాచరణ చేయాలి.” అని చంద్రబాబు సూచించారు. ప్రస్తుతం ఉద్యాన పంటల ద్వారా రూ.1,26,098 కోట్ల రూపాయల జీవీఏ వచ్చిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఆక్వా అనుబంధ పరిశ్రమ ద్వారా రూ.1.12 లక్షల కోట్ల మేర జీవీఓ జోడించినట్టు అధికారులు వెల్లడించారు.

**రాష్ట్రంలో మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యం**


ఆర్థికాభివృద్ధితో పాటు రాష్ట్రంలోని ప్రజలకు నాణ్యమైన జీవన ప్రమాణాలు ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. “అత్యధిక తలసరి ఆదాయం కలిగిన రాష్ట్రంగా ఏపీ తయారు కావాలి. బెటర్ సొసైటీ, బెటర్ లివింగ్ స్టాండర్డ్స్ తీసుకువచ్చేలా ప్రభుత్వ శాఖలు పని చేయాలి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణాలు ఎలా నిర్దేశిస్తున్నారో పరిశీలించండి. ప్రతీ రంగంలోనూ ఏపీ ముఖ్య భూమిక పోషించాలి. గ్రామస్థాయి నుంచి కుటుంబం వారీగా పర్యవేక్షణ జరగాలి. లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్రం ఇచ్చే నిధులకు సంబంధించిన సమాచారాన్ని క్రోడీకరించండి. ప్రతీ కుటుంబం తాలూకు ఆర్థిక, ప్రజారోగ్య వివరాలు నమోదు కావాలి. ఫారెస్టు గ్రీన్ కవర్, ఎయిర్ క్వాలిటీ, తలసరి విద్యుత్ వినియోగం ఇలా అన్ని అంశాలను ఆయా శాఖలు నమోదు చేయాలి. కేవలం ఆదాయం, సంపద సృష్టికి మాత్రమే పరిమితం కావొద్దు.” అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**ప్రతీ విభాగానికీ ఓ ఇండికేటర్**

“వివిధ రంగాల్లో ఫలితాలను సాధించేందుకు ఏ ప్రమాణాల్ని నిర్దేశించుకున్నారనేది కూడా కీలకం. ప్రస్తుతం అవేర్ ద్వారా 42 అంశాలను కొలుస్తున్నాం... వివిధ ప్రభుత్వ శాఖలు కూడా ఇదే స్థాయిలో ప్రమాణాలు నిర్దేశించుకుని ఇండికేటర్లు ఏర్పాటు చేసుకోవాలి. విద్యుత్, రవాణా, జలవనరులు, పరిశ్రమలు, స్వచ్ఛాంధ్ర ఇలా అన్ని విభాగాలూ ఇండికేటర్లను నిర్దేశించుకోవటం ద్వారా మెరుగైన జీవన ప్రమాణాల్ని సాధించే అవకాశం ఉంటుంది. ఈ ప్రమాణాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎలా ఉందో కూడా ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలి. ఆగస్టు 15 నుంచి ప్రభుత్వం అందించే 700 సేవలు ఆన్ లైన్ లో అందుబాటులో ఉంచాలి. కేవలం 60 లక్షల జనాభా, పరిమితమైన వనరులతో సింగపూర్ దేశం అంతర్జాతీయంగా విజయాలు సాధిస్తోంది. భారత్ లో 140 కోట్లకు పైగా జనాభా, అపారమైన వనరులతో చాలా విజయాలు సాధించే అవకాశం ఉంది. బయటి ప్రపంచం చూడకుండా మనకు మనమే తెలివైన వాళ్లని భావించుకోవడం సరికాదు. ఆర్టీజీఎస్ ద్వారా వచ్చే సమచారాన్ని క్రోడీకరిస్తే అది అతిపెద్ద సంపద అవుతుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఆ సమాచారాన్ని విశ్లేషించి వినియోగించుకుని ప్రభుత్వ శాఖల సామర్థ్యాన్ని పెంచుకునే అవకాశముంది. అలాగే ప్రతీ త్రైమాసికానికీ సాధిస్తున్న పురోగతిపై ప్రభుత్వ శాఖలు సమీక్షించుకోవాలి.” అని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమీక్షలో మంత్రి పయ్యావుల కేశవ్, సీఎస్ కె.విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు

## గ్రామ పంచాయతీ రోడ్డు ఆక్రమణ

## పంచాయతీ కార్యదర్శి,స్పెషల్ ఆఫీసర్ల పై ప్రజావాణిలో ఫిర్యాదు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 04(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా: జహీరాబాద్/**మండల పరిధిలోని ఆనెగుంట గ్రామ పంచాయతీ రోడ్పై పక్కనున్న వ్యక్తి గొల్ల పండరి తండ్రి నాగన్న జహీరాబాద్ మండలం ఆనెగుంట గ్రామములో అక్రమంగా నిర్మాణం చేపట్టారు,గ్రామ కంఠము యొక్క రోడ్డు అయినప్పటికీ సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి ఎంపీడీఓ,ఆర్డీవో,డిపివో లకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు ఆయనపై ఎలాంటి చర్యలు చేపట్టలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు,పంచాయతీ కార్యదర్శి సమాదానం ఇస్తూ”మీ ఊళ్లో చాలామంది ఇల్లు ఇలానే కట్టారుగా, ఇంకా చాలామంది కడుతున్నారు అని ఫిర్యాదు చేసిన మాకే నోటీసులు జారీ చేశారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేసాడు ఇట్టి విషయమై ఎంపీడీఓ ని సంప్రదించగా మీరు మీరు ఏమైనా చేసుకోండి మాకు సంబంధం లేదు అని నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారు,జేసీబీతో గుంతలు తీయడానికి ప్రయతించిన ప్రతి సారి పని ఆపే ప్రయత్నం చేసినప్పుడు పండరి మరియు ఆయన భార్య మా కుటుంబ సభ్యులను దూషించారు,కార్యదర్శి మాకు ఇల్లు కట్టుకోమన్నారు మీరు ఏం చేస్తారో చేసుకోండి అని నోటికొచ్చినట్లు బూతు మాటలు తిట్టినారు మాకు ఇచ్చిన నోటీసుకి నా సమాధానం వ్రాత పూర్వకంగా ఇస్తే తీసుకోలేదు మరుసటి రోజు వారు నన్ను ఒప్పుకోమని ఒత్తిడి చేసినారు ఈ రోడ్ మా ఇంటికి వెళ్లే ఏకైక దారి ఇది మూసేస్తే మేము ఇంటికి వెళ్లలేం ఆటో కార్ వెళ్ళడానికి స్థలం ఉండదు కావునా వెంటనే అక్రమ నిర్మాణాన్ని ఆపించండి పంచాయతీ రోడ్పై కబ్జాచేయడానికి ప్రయత్నిస్తున్న వ్యక్షి పై చర్య తీసుకుని పంచాయతీ కార్యదర్శి, స్పెషల్ ఆఫీసర్ ఎంపీఓ తదితరు అధికారులపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఈ విషయాన్ని అత్యవసరంగా పరిశీలించి మాకు న్యాయం జరగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు ఆనెగుంటకు చెందిన గొల్ల క్రిష్ణ మూర్తి తెలిపారు

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం.

## గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 28 ఫిర్యాదులు స్వీకరణ:

## జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్.



**రాజన్న సిరిసిల్ల జిల్లా ఆగస్టు 4 (ప్రజాబలం ప్రతినిధి)**ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే ఐపీఎస్, తెలిపారు. ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 28 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# జర్నలిస్టు కలం... ప్రజాస్వామ్య బలం

# పిచ్చి మొక్కల పేరుతో తులసి మొక్కను పీకెయ్యడం సరికాదు

**పీవీ నరసింహారావు ( సీనియర్ జర్నలిస్టు )**



హైదరాబాద్ ఆగస్టు 4 ఎక్కడైతే స్త్రీ గౌరవించబడుతుందో అక్కడ దేవతలు ఆనంద నాట్యం చేస్తారట... ఎక్కడైతే జర్నలిస్టు స్వేచ్ఛగా ...సమాజ హితంగా పనిచేయ గలుగుతాడో అక్కడ ప్రజాస్వామ్యం , పరిఢవిల్లుతుంది. ప్రజలు సుఖశాంతులతో జీవించగలుగుతారు అని అంటుంటారు.లోక కళ్యాణమే పరమార్ధంగా వార్తలు మోసే నారదుడే కాదు... దుష్ట శిక్షణలో శిష్ట రక్షణలో శ్రీకృష్ణుడు శ్రీరాముడు... నిత్యం సమాజ హితమే ధ్యేయంగా, సంఘసంస్కర్తగా, సామాజిక సేవకుడిగా, ప్రజాస్వామ్య పరిరక్షకుడిగా ,జీతం లేకుండా 24 గంటలు పని చేస్తే కలంకార్మికుడు జర్నలిస్టు. ఎంచుకున్న వృత్తి కుటుంబాన్ని పోషించలేకున్నా... నిరంతరం పనిచేసే సామాజిక కలం కార్మికుడు జర్నలిస్టు. నచ్చిన వార్తలు వస్తే పొగడ్తలతో ముంచెత్తుతారు. నచ్చని వి వస్తే విమర్శిస్తారు.. కేసులు కూడా పెడతారు. అయినా మొక్కవోని ధైర్యంతో ప్రజలకు అండగా ఉంటూ ముందుకు వెళ్లేవాడే జర్నలిస్టు. ప్రభుత్వం అందించే అక్రెడిటేషన్ కార్డ్ ( గుర్తింపు) కలిగినవాడు మాత్రమే కాదు.. ప్రజలు నచ్చే.. సమాజం మెచ్చే రాతలు రాసే ప్రతివాడు జర్నలిస్టు. సమాజానికి, ప్రజాస్వామ్యానికి... శాసనమండలి, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థ తర్వాత నాలుగవ మూల స్తంభం మీడియా ( ఫోర్త్ ఎస్టేట్). క్రీడా ,సాంస్కృతిక, క్రైమ్, పొలిటికల్ ,సినిమా ,ఫోటో ఇలా అనేక రంగాలలో ప్రత్యేక నైపుణ్యం గల జర్నలిస్టులు పనిచేస్తున్నారు. స్థూలంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా గా పిలుచుకోవడం జరుగుతుంది. ఈ మధ్యకాలంలో మీడియా ఒక చర్చా వేదికగా కూడా మారింది. పిచ్చి మొక్కల పేరుతో తులసి మొక్కను పీకెయ్య రాదు. అన్యాయానికి గురయ్యే రైతుల పట్ల, కార్మికుల పట్ల ,ఉద్యోగుల పట్ల... ఇలా ఇలా అన్ని సమాజంలోని వర్గాలకు అండగా నిలబడే వ్యక్తి జర్నలిస్టు. తన జీవితాన్ని సమాజం కోసం త్యాగం చేసే నిస్వార్థ జీవి జర్నలిస్టు. ఆయన అడుగుతున్నది కనీస వేతనం .ఉద్యోగ భద్రత . అక్రెడిటేషన్ పేరుతో గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు, ప్రయాణించేందుకు ఉచిత బస్సు పాసులు, రాయితీపై రైల్వే ప్రయాణం ,60 సంవత్సరాలు పైబడిన వృద్ధ సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్, ప్రైవేటు పాఠశాలల్లో కళాశాలలో తమ పిల్లలకు 50% ఫీజులు మాత్రమే తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాడు. దౌర్జన్యం చేసే వారి నుంచి కనీస రక్షణ, వృత్తి భద్రతను కోరుకుంటున్నారు. ఇవి గొంతెమ్మ కోరికలు కాదు. స్వేచ్ఛ, కనీస సౌకర్యాలు. జర్నలిస్టులను కాపాడుకోవడం అంటే ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడమే. ఈ జర్నలిస్టులు... మీడియా లేకుంటే....!

## ఘనంగా కోటి పార్థివలింగార్చన మహోత్సవం



**నిజామాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఆగస్టు 4 ()బీశ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో నిజామాబాద్ లోని వినాయక్ నగర్ లో ప్రశాంతి హోమ్స్ మహిళా సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసుదేవ సత్సంగ్ వ్యవస్థాపక అధ్యక్షులు లక్ష్మీ సౌభాగ్యవతి శారద రాజేశ్వర్ దంపతులు మరియు కవిత, ఉమా పర్యవేక్షణలో కోటి పార్థివలింగార్చన మహోత్సవము అత్యంత వైభవముగా జరిగినది . ముందుగా దీపారాధన, కలశస్థాపన ,గణపతి ,గౌరీపూజ ,నవగ్రహ ఆరాధన ,మరియు భక్తులు పుట్టమన్ను చేత 108 పార్థివ లింగములు చేసి ఆ శివలింగాలకు పంచామృత అభిషేకము రుద్రాభిషేకము, భస్మార్చన ,పుష్పార్చన ,బిల్వార్చన, ధూప, దీప ,నైవేద్యములతో పూజ చేసిరి. శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి మరియు బాసర శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధా శ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీ నిర్మల అంబికానాథ శర్మ పూజాది కార్యక్రమములు చేయించి మాట్లాడుతూ బాసర క్షేత్రంలో 12 జ్యోతిర్లింగాల దేవాలయం ఈశాన్య భాగమున కోటి పార్థివలింగ స్తూపము నిర్మించినామని అందులో కోటి (పార్థివ)శివలింగములను స్థాపన చేయ దలచినామని , కోటిలో 90 లక్షల శివలింగాలను భక్తులతో చేయించడం, స్థాపన చేయడము జరిగినదని ,ఇంకా 10 లక్షలు లింగాలు చేయవలసి ఉన్నవని మరియు ఆసక్తి గల మహిళా బృందం వారు7416770841 సంప్రదించి వారి వివరాలు తెలిపినచో పుట్టమన్ను ఉచితముగా ఇచ్చి మీతో శివలింగాలు మరియు పూజ కార్యక్రమాలు చేయించి అట్టి లింగములను కోటి పార్థివలింగ స్తూపం యందు నిక్షిప్తం చేయబడును అని శర్మతెలిపినారు.. ఈ కార్యక్రమంలో శ్రీ వాసుదేవా సత్సంగ్ వ్యవస్థాపక అధ్యక్షులు లక్ష్మీ సౌభాగ్యవతి శారదా రాజేశ్వర్ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రదోషకాల శివార్చన పార్థివలింగార్చన మిక్కిలి గొప్పదని దాని ప్రాశస్త్యం గురించి చెప్పినారు.. మరియు బాసర సరస్వతీ స్తూప పార్థివ లింగస్తుప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిర వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాధశర్మ ను నిర్వాహకులు సన్మానించారు. ప్రశాంతి హోమ్స్ నివాసులు అశ్విని ,లలిత, మంజుల, అనిత, జ్యోతి, స్వరూపారాణి ,రంజని, కవిత ,విజయ, సౌభాగ్య ,తదితరులు ద్వాదశ జ్యోతిర్లింగ మందిరమునకు సంవత్సర కాల పూజలకు సహకరిస్తామని అన్నారు. అని శర్మ తెలిపారు

## శ్రీ లక్ష్మీ నృసింహుని సన్నిధిలో...అర్చక సేవలో ఐదు దశాబ్దాలు పదవీ విరమణోత్సవంలో ప్రధానార్చకులు నల్లంది గల్ లక్ష్మీనరసింహాచార్యులు





**యాదగిరిగుట్ట ప్రజాబలం ప్రతినిధి:** ఆగస్టు4 : భక్తుల కొంగుబంగారంగా కోట్లాదిమంది భక్తుల పూజలు అందుకుంటున్న యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లో అనేక అర్చక హోదాలలో దాదాపు ఐదు దశాబ్దాల పాటు పనిచేసిన తన జీవితం ధన్యమైందని, దేవస్థానం అభివృద్ధిలో తాను భాగస్వామ్యం కావడం పూర్వజన్మ సుకృతం అని, జీవితాంతం ఆధ్యాత్మిక సేవలో గడుపుతానని ప్రధాన అర్చకులుగా పదవీ విరమణ చేసిన నల్లందిగల్ లక్ష్మీనరసింహాచార్యులు అన్నారు. తన అర్చక సేవలకు సహకారం అందించిన ముఖ్యమంత్రులకు, మంత్రులకు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు ,విఐపి లకు, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్లకు, ఉన్నతాధికారులకు, యాదగిరిగుట్ట దేవస్థానం అధికారులకు ,సిబ్బందికి, భక్తులకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎస్ వెంకట్రావు, కలెక్టర్ ఎం హనుమంతరావు, ఇతర అధికారులు, సిబ్బంది ,అర్చకులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సన్మానించారు. శ్రీ స్వామివారి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు. ఆయన చేసిన సేవలు యాదగిరి దేవస్థానం చరిత్రలో నిలిచిపోతాయని కొనియాడారు.సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం వేణుగోపాల పురం గ్రామానికి చెందిన ధర్మచార్యులు సీతమ్మ దంపతులకు నాలుగో సంతానంగా జన్మించారు 1979 డిసెంబర్ 13న యాదగిరిగుట్ట ఆలయంలో పరిచారకుడిగా తన ప్రస్థానం ప్రారంభించారు. అంచలంచలుగా ఎదిగి, పదోన్నతులు పొంది ప్రధాన ఆచార్యులుగా ఉద్యోగ విరమణ చేశారు, ఈ కార్యక్రమంలో కాంచి, మేలుకోటి ( కర్ణాటక) తిరుమల, అహోబిలం, ఒంటిమిట్ట, కదిరి, అన్నవరం, సింహాచలం, భద్రాచలం తదితర దేవాలయాలకు చెందిన అర్చకులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు

## వసతి గృహాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన కామన్ మెనూ అమలుకావడం లేదు



### తెలంగాణ రాష్ట్ర ఈబిసి సంఘం అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ ఆగస్టు 4 ()బీప్రభుత్వం ప్రవేశపెట్టిన కామన్ మెనూ ఉమ్మడి రంగారెడ్డి మహబూబ్నగర్ నల్లగొండ నిజాంబాద్ మెదక్ వంటి జిల్లాల లలో ఏమాత్రం అమలు కావడం లేదని తెలంగాణ రాష్ట్ర ఈబిసి సంఘం అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. %వవ% మేరకు రాష్ట్ర బిసి సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రబాకర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. తమ సంగం సభ్యుల బృందం స్వయంగా వసతి గృహాలను సందర్శించి విద్యార్థులతో మమేకమై మెనూ అమలు తీరును తెలుసుకున్నట్లు తెలిపారు. పిల్లలకు రోజువారి మెనూ అమలులో పూర్తిగా వైఫల్యం చెందిందని మంత్రికి చెప్పడం జరిగిందని తెలిపారు. జిల్లా సంబంధిత సంక్షేమ అధికారులకు దృష్టికి తీసుకు వెళ్లిన కనీసం స్పందించడం లేదని మంత్రికి వినతిపత్రం ద్వారా తెలియపరచడం జరిగిందన్నారు.మెనూ అమలు తీరు పరిశీలించడానికి సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షతన మాజీ డిజిపి పర్యవేక్షణ లో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది బీసీ సంక్షేమ జిల్లా అధికారులు కొంతమంది మెనూ అమలయితలేదని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లితే ఆ సంబంధిత అధికారులను చరవాణి ద్వారా సంప్రదించిన ఆ కలెక్టర్లని తప్పుడు పట్టించిన దాఖలాలు ఉన్నాయని పేర్కొన్నారు.అంటే పరిస్థితి ఎంతవరకు ఉందో గమనించాలని మంత్రి గారికి చెప్పడం జరిగింది సమస్య ను పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇవ్వడం జరిగిందని ప్రబాకర్ రెడ్డి తెలిపారు.మంత్రి ని కలిసిన వారిలో రాజు, రమేష్, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు

## సదాశివపేట నుండి భద్రాచలంకు పాదయాత్ర




**సంగారెడ్డి నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 04 (ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా:సదాశివపేట/హిందూ ధర్మంపై జరుగుతున్న అసాంఘిక శక్తుల దాడులను నిరసిస్తూ, హైందవ సాంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలని, లోక కళ్యాణమును కాంక్షిస్తూ సదాశివపేట పట్టణానికి చెందిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెమలికొండ వేణుమాధవ్ భద్రాచలం సీతారామ చంద్రుల పుణ్యక్షేత్రం వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్ర సోమవారం సదాశివపేట పట్టణంలోని కృష్ణానగర్ కాలనీ లో గల పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం నుండి వేద బ్రాహ్మణుల ప్రత్యేక పూజలు, ఆశీర్వచనములతో ప్రారంభించారు,ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు కొవ్వూరు సంగమేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై ఇటీవల దాడులు జరుగుతున్నాయన్నారు. సమాజంలో అలజడిని సృష్టించే అసాంఘిక శక్తుల మూలాలపై ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. హిందూ దేవాలయాలు వాటి ఆస్తులు,హిందూ మహిళలు, సనాతన ధర్మం సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకునేందుకు హిందువులంతా సంఘటితంగా ఉండాలని అన్నారు.0 ఈ కార్యక్రమంలో రాజేశ్వర రావు దేశ్పాండే, కొవ్వూరు సంగమేశ్వర్,ఓదెల మాణిక్ రావు,సర్వోత్తమ శర్మ, వెంకటరమణ ఆచార్య, కొత్త రమేష్,సగ్గం రాములు,పల్లె నాగేష్ యాదవ్, ఆంజనేయులు యాదవ్,కుమ్మరి రాజు,బెస్త రాము,కుమ్మరి రాజు,శ్రీధర్, కంబాలపల్లి ఆంజనేయులు, ఆత్మకూరు రాజు,విజయ్,మాజీ కౌన్సిలర్ గుండు రవి,ఆదిత్యాకులకర్ణి, బిజెపి పట్టణ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్,విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పవన్ గౌడ్, సుధాకర్ రెడ్డి,విష్ణు,ద్వారక రవి,తదితరులు పాల్గొన్నారు

## అపోలో దుకాణంలో చోరీ

తిరుపతిలో అంతరాష్ట్ర దొంగల ముఠా రెచ్చిపోయింది. నిత్యం జనావాసాలు తిరిగే గాంధీరోడ్డులోని అపోలో దుకాణంలో ముగ్గురు ముఠా సభ్యులు చోరీకి పాల్పడ్డారు. కారులో వచ్చిన నిందితులు గొడుగులను అడ్డం పెట్టుకుని కట్టర్ తో అపోలో దుకాణం తాళాలను బద్దలు కొట్టారు. దుకాణంలోకి ప్రవేశించి 50వేల రూపాయల నగదుతో పాటు క్యాష్ బ్యాక్స్ ను ఎత్తుకెళ్లారు. సిసి టివి ఫుటేజ్ ద్వారా పోలీసులు నిందితులను గుర్తించారు. నిందితులు కర్ణాటక వాసులుగా పోలీసులు నిర్ధారించారు.

ఆదివారం తెల్లవారుజామున జరిగిన దొంగతనంకు సంబంధించిన సిసి ఫుటేజ్ ను పోలీసులు ఈరోజు మీడియాకు విడుదల చేశారు..

# రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి శ్రావణమాసం రెండవ సోమవారం సందర్భంగా రాజన్న ఆలయానికి భక్తులు పోటెత్తినారు. స్వామి వారి దర్శనానికి రాష్ట్రంలోని నలుమూలల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో ఆలయ పరిసర ప్రాంతాల్లో భక్తులతో సందడిగా మారినాయి. రాజన్న ఆలయ పరిసరాలు, కళ్యాణ కట్ట, ధర్మగుండం, క్యూలైన్లలో భక్తుల రద్దీతో సందడి నెలకొంది. భక్తులు వేకువజాము నుండే పవిత్ర ధర్మగుండంలో కుటుంబ సమేతంగా పుణ్యస్నానాలు ఆచరించి, క్యూలైన్ల ద్వారా వెళ్లి స్వామివారిని దర్శించుకొని, శివునికి ప్రీతికరమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతాలు, మహిళా భక్తులు కుంకుమ పూజలు చేశారు, గండ దీపం వెలిగించారు. తామేత్తు బంగారం ( బెల్లం)ను స్వామివారికి సమర్పించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ఇన్చార్జి ఈవో రాదాబాయి, ఆలయ అధికారులు, పోలీస్ సిబ్బంది, పర్యవేక్షణ చేశారు. వేల మంది భక్తుల స్వామి వారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. సోమవారం రోజున రాజన్న ఆలయానికి 49,990 మంది భక్తులు రాజన్నను దర్శించుకున్నారని ఆలయ వర్గాలు పేర్కొన్నాయి

## వేములవాడ అర్బన్ మండలంలో బిజెపి ఇంటింటి ప్రచారం.

## బూతు నెంబర్ 193,195 లో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** సోమవారం రోజున వేములవాడ అర్బన్ మండలంలోని మార్పాక గ్రామంలో భారతీయ జనతా పార్టీ ( బిజెపి ) మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ప్రతి ఇంటికి బిజెపి, ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షుడు అనే నినాదంతో బూత్ నెంబర్ 193,195 పరిధిలో ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గంధ మల్ల ఆనంద్ గౌడ్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి హాజరై బూత్ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లారు. అనంతరం వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా మోడీ పాలనలో కేంద్ర ప్రభుత్వం ప్రజల మేలు కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినది అని వివరించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని ఆరోపిస్తూ, ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు.



ఈ కార్యక్రమంలో వేములవాడ అర్బన్ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్, రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నద్యాడపు వెంకటేష్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వెంకటేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి చంద్రగిరి ప్రశాంత్, నర్సింగ్ రోజు శంకర్ తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# టీజీ ఆర్టీసీ ప్రత్యేక యాత్ర ప్యాకేజీ ద్వారా వేములవాడ రాజన్నను దర్శించుకున్న భక్తులు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ( టీజీ ఆర్టీసీ) శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక యాత్ర ప్యాకేజీ బస్సులను ఏర్పాటు చేసింది. ఈ ప్యాకేజీ ద్వారా దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని భక్తులు పెద్ద సంఖ్యలలో దర్శించుకున్నారు.

టీజీ ఆర్టిసి హైదరాబాద్ మియాపూర్ డిపో బస్సలు ప్రతిరోజు ఉదయం ఈ యాత్ర బస్సులు బయలుదేరుతున్నాయి. ప్రముఖ పుణ్యక్షేత్రాలైన వేములవాడ తో పాటు కొమురవెల్లి, కొండగట్టు, ధర్మపురి వంటి ప్రసిద్ధ ఆలయాలను ఈ యాత్ర ప్యాకేజీలో కలిపారు. ఉదయం హైదరాబాదు నుంచి బయలుదేరిన బస్సులు పుణ్యక్షేత్రాలు దర్శనం అనంతరం అదే రోజు సాయంత్రం తిరిగి హైదరాబాదు నగరానికి చేరుకుంటాయి. ఈ సందర్భంగా టి జి ఆర్ టి సి అధికార ప్రతినిధి మాట్లాడుతూ శ్రావణమాసంలో పుణ్యక్షేత్రాలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. అందుకు అనుగుణంగా ఈ యాత్ర ప్యాకేజీలను ఏర్పాటు చేశాం. భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈవో రాధా భాయి మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు ఎంతో ఉపయుక్తంగా మారాయి. భక్తుల కోసం ప్రభుత్వ రంగ సంస్థలు తీసుకుంటున్న చర్యలు అభినందనీయమైనవి అని పేర్కొన్నారు. భక్తులు ఆర్టీసీ అందిస్తున్న ఈ ప్రత్యేక యాత్ర సదుపాయాన్ని ఆస్వాదించాలని, రోజురోజుకు ఈ సేవకు స్పందన పెరుగుతుందని అని పేర్కొన్నారు

## సిరిసిల్ల వారాల సంఘంలో నూతన కార్యవర్గం ఏర్పాటు



**రాజన్న సిరిసిల్ల జిల్లా , ఆగస్టు 4 (ప్రజాబలం ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా వారాల సంఘ సంఘంలో నేడు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి కరీంనగర్ జోన్ అధ్యక్షులు వెలిశెట్టి వెంకటేశం , రాష్ట్ర ఉపాధ్యక్షులు దూబల రాజేశం, జోనల్ కార్యవర్గ సభ్యులు, ఆధ్వర్యంలో అధ్యక్షునిగా గుండమీది రామకృష్ణ , ఉపాధ్యక్షులుగా వెలిశెట్టి లింగయ్య, బోదు సుదర్శన్, ప్రధాన కార్యదర్శిగా పసుల సుందర్, సహాయ కార్యదర్శిగా దూబల రవీందర్, కోశాధికారిగా కొండమీది మొగిలి, కార్యవర్గ సభ్యులు బీ దుబాల మనోహర్, కొండమీద శంకర్, కొండమీద సాయికుమార్, అమిశెట్టి సురేష్, వెలిశెట్టి నవీన్. ముఖ్య సలహాదారులుగా దుబాల వెంకటేశం, దుబాల మొండయ్య, జోనల్ కౌన్సిల్ సభ్యునిగా దూబాల బుచ్చిరాజు, ఎన్నుకోవడం జరిగింది. వారి చేత ప్రమాణస్వీకారం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర , జోనల్ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఢిల్లీ బీసీ గర్జనకు బయలుదేరిన వేములవాడ కాంగ్రెస్ శ్రేణులు.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ఆగస్టు నెల ఆరవ తేదీన ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగే బీసీ గర్జన కార్యక్రమానికి వేములవాడ పట్టణ మరియు అర్బన్ ప్రాంతాలకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఉదయం వేములవాడ నుండి బయలుదేరి సికింద్రాబాద్ లోని చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ఢిల్లీకి బయలుదేరారు. ఈ సందర్భంగా వేములవాడ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల పరిరక్షణ, హక్కుల కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఢిల్లీకి వెళ్లిన నాయకులలో వేములవాడ అర్బన్, రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్, పిల్లి కనకయ్య, జిల్లా కార్యదర్శి కూరగాయల కొమురయ్య, వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, తదితరులు తరలి వెళ్లారు




# సమిష్టి కృషితోనే సంపూర్ణ తా అభియాన్ లో రాష్ట్ర స్థాయిలో అవార్డు.

### సంపూర్ణత అభియాన్ రాష్ట్ర అవార్డు అందుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.కు టి.జి.ఓ.లు ములుగు జిల్లా ఘన సన్మానం.సత్కారం.




**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) ఆగస్టు 4:** సమిష్టి కృషితోనే సంపూర్ణ తా అభియాన్ లో రాష్ట్ర స్థాయిలో అవార్డు సాధించామని జిల్లా కలెక్టర్ టి.ఎస్. తెలిపారు.

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (%ాజు-ా%), తెలంగాణ ఆధ్వర్యంలో ఆగస్టు 2న హైదరాబాద్ రాజ్‌భవన్‌లో నిర్వహించిన లి"సంపూర్ణత అభియాన్ రాష్ట్ర స్థాయి అవార్డుల కార్యక్రమం"లిలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టీ.ఎస్, రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి పురస్కారాన్ని అందుకున్నారు.

ఈ సందర్భంగా ములుగు జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కి ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డు అందుకోవడం మన జిల్లా కు గర్వకారణం. ఇది ఒక వ్యక్తిగత విజయంగా కాకుండా, అందరి సమిష్టి కృషి ఫలితంగా సాధించగలిగిన గొప్ప విజయంగా భావిస్తున్నాను. ఇదే స్ఫూర్తితో అందరూ సమన్వయం తో కలిసి పనిచేస్తూ, జిల్లాను అభివృద్ధి మార్గంలో ముందుకు నడిపిద్దామని అన్నారు.




అదే కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో అవార్డు అందుకున్న అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు %ు+ూం% ములుగు జిల్లా అధ్యక్షులు కూడా సంఘం తరపున సత్కరించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ "పనినే పరమావధిగా భావించి, అంకితభావంతో పనిచేస్తే సేవకు గుర్తింపు లభిస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో %ు+ూం% జిల్లా కార్యదర్శి కందుల జీవన్ కుమార్, ట్రెజరర్ ప్రకాశ్ రెడ్డి, ఉపాధ్యక్షులు దేవరాజ్, కొమురయ్య, శిరీష, రాజు, విజయభాస్కర్, శైలజ, యశ్వంత్, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.

### సోమవారం జిల్లా కేంద్రం లోని జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేశారు.




**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) ఆగస్టు 4 :** ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రి పరిసరాలను, సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపీ, ఇన్‌పేషెంట్ రిజిస్టర్, ల్యాబ్‌లో రక్త పరీక్షల పరికరాలు, శస్త్రచికిత్స గదులను, ఆయన పరిశీలించి వైద్యాధికారులు, రోగులకు అందిస్తున్న బోజన సిబ్బందికి తగు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలల్లో అందిస్తున్న వైద్యసేవలపై ప్రజలకు నమ్మకం కలిగించాలని వివరించారు.



ఆసుపత్రి రోజుకు ఎంత మంది ప్రజలు వైద్య సేవలకు వస్తున్నారని, రోజుకు ఎంతమంది వైద్యసేవలకు వస్తున్నారని అడుగగా 150 నుండి 200 మంది వరకు వస్తున్నారని ఓపి. సేవలు పెంచాలని వైద్యులను ఆదేశించారు. వైద్య సేవలకు ఎలాంటి వ్యాధితో బాధపడే వారు వస్తున్నారని వైద్యాదికారులను అడిగి తెలుసుకుని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలపై ప్రజలకు నమ్మకం కలిగించాలని సూచించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని అన్ని సమయాలలో వైద్య సేవలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు.

24 గంటల పాటు సేవలు అందుబాటులో ఉండాలని, తప్పనిసరి వైద్యులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యసేవలు అందించాలని తెలిపారు. అలాగే పాము, కుక్క కాటు వంటి ప్రమాదాల నివారణకు అవసరమైన మందులు, వ్యాక్సిన్ అన్నివేళల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ చంద్ర శేఖర్, , తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

### తల్లి పాలతో బలమైన భవిష్యత్ :డిఆర్ఓ పద్మజ రాణి.




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 04(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/**సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తల్లిపాల వారోత్సవాలు పోషకాహార దినోత్సవం పోస్టర్లను డి ఆర్ ఓ పద్మజ రాణి , జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారిణి లలితా కుమారి,జడ్పీ సీఈఓ జానకి రెడ్డి,పిడిడి ఆర్ డి ఓ జ్యోతి ,జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. నాగనిర్మల, సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు,ఈ సందర్భంగా డిఆర్ఓ పద్మజ రాణి మాట్లాడుతూ తల్లి పాలు త్రాగడం వల్లన శిశువుల ఎదుగుదల బాగుంటుందని,రోగనిరోధక శక్తి పెరుగుతుందని చెప్పారు.ముఖ్యంగా బరువు తక్కువగా పుట్టిన శిశువులకు తల్లి పాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు,ఆగస్టు నెలలో తల్లి పాల వారోత్సవాలు ,పోషకాహార దినోత్సవం జరుపుకుంటారని, తల్లి పాల వారోత్సవాలు ఆగస్టు 1 నుండి 7 వరకు జరుపుకుంటారని ప్రపంచ తల్లిపాల వారంగా కూడా పిలుస్తారన్నారు,ఈ వారం తల్లి పాల ప్రాముఖ్యత, పిల్లల పెరుగుదలకు తల్లి పాలు ఎంత ముఖ్యమో అవగాహన కల్పించడం జరుగుతుందని,తల్లి పాల వారోత్సవాలు,ప్రపంచవ్యాప్తంగా తల్లిపాలను ప్రోత్సహించడానికి ,శిశువుల ఆరోగ్యాన్ని మెరుగు పరచడానికి ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు జరుపుకుంటామని తెలిపారు. ఈ వారంలో తల్లి పాల ప్రాముఖ్యత, అందులో ఉన్న పోషక విలువలు,శిశువులకు తల్లి పాలు అందించడంవల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు,అదే విధంగా,పోషకాహార దినోత్సవం ద్వారా చిన్నారుల్లో పెరుగుదలకు అవసరమైన పోషకాహారం ప్రాధాన్యతనుఅవగాహన కార్యక్రమాల ద్వారా వివరించనున్నట్లు పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు,సిడిపిఓ లు తదితరులు పాల్గొన్నారు

## వేములవాడలో తల్లిపాల వారోత్సవాలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** వేములవాడ పట్టణంలోని మార్కండేయ నగర్, గాంధీనగర్, బద్ది పోచమ్మ వీధిలో ఐసిడిఎస్, సిడిపిఓ సౌందర్య ఆదేశాల మేరకు సూపర్వైజర్ అంజమ్మ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్ల పర్యవేక్షణలో జరిగిన తల్లిపాలు వారోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లులు, పాలిచ్చే స్త్రీలు, తల్లిపాల ప్రాముఖ్యతను చెప్పడం, కొలెస్ట్రామ్ ( మొదటి పాలు) యొక్క వివరణ మరియు దానిలో విటమిన్లు ( ఏ డి ఈ కే ) మరియు రోగ నిరోధక శక్తి కోసం ప్రతిరోధకాల సమృద్ధిగా ఉంటుంది. శిశువులకు మొదటి ఆరు నెలలు నీరు లేదా ఇతర ద్రవాలు ఇవ్వకుండా కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచన. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జ్యోతి, శ్రీవాణి, మునెమ్మ, ఆశా వర్కర్లు, తల్లులు, గర్భిణీ స్త్రీలు,ఆయాలు, బాలికలు, పిల్లలు తదితరులు హాజరయ్యారు.

### గ్రామాల్లో పకడ్బందీగా విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలి.

### వేములవాడ రూరల్, బోయినపల్లి పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసిన వేములవాడ ఏ ఎస్ పి.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** సోమవారం రోజున వేములవాడ రూరల్, బోయినపల్లి పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేసి స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, వారికి కేటాయించిన కిట్ ఆర్టికల్స్, జనరల్ డైరీ, స్టేషన్ రికార్డులు పరిశీలించి పెండింగ్ కేసులపై క్షుణ్ణంగా రివ్యూ చేసి పలు సూచనలు చేసిన ఏఎస్పి శేషాద్రిని రెడ్డి.

ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా గ్రామాల్లో పకడ్బందీగా విజిబుల్ పోలీసింగ్ ని అమలు చేస్తూ నిఘ పెంచాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారులు, సిబ్బంది సంసిద్ధంగా ఉండాలన్నారు. అధికారులు, సిబ్బంది తరచూ గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో మంచి సత్సంబంధాలు కొనసాగించాలని, గ్రామాల్లో ఏ చిన్న సంఘటన జరిగిన వెంటనే తెలిసేలా ఇన్ఫర్మేషన్ వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ ల పరిధిలోని రౌడీషీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతినెల వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలని ఆదేశించారు. స్టేషన్ల పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని ప్రతిరోజు వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు.

అనంతరం స్టేషన్ల ఆవరణలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఏ ఎస్ పి వెంట వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సైలు రాజా కుమార్, అంజయ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు

## రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన కానిస్టేబుల్ రాజలింగం

### పూణెలో జరిగే నేషనల్ పోలీస్ డ్యూటీ మీట్ కు అర్హత సాధించడం జరిగింది.

### రాజలింగం ను అభినందించిన జిల్లా ఎస్పీ పరితోష పంకజ్ ఐపిఎస్.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 04(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/** గత జూలై 31 నుండి ఈ నెల 2వ తేదీ వరకు పోలీస్ ట్రైనింగ్ కాలేజ్, వరంగల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి పోలీసు డ్యూటీ మీట్ నందు సంగారెడ్డి జిల్లా నుండి చార్మినార్ జోన్ తరుపున రాష్ట్ర స్థాయి పోలీసు డ్యూటీ మీట్ కు హాజరైన రాజలింగం,కంప్యూటర్ అవేర్నెస్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి,రాష్ట్ర స్థాయిలో 3వ స్థానంలో నిలవడం జరిగిందని,రాష్ట్ర స్థాయిలో జిల్లా పేరును ముందు ఉంచడంలో మంచి ప్రతిభ కనబరిచాడని, రాజలింగం ను ఎస్పీ అభినందించారు,తదుపరి పూణెలో జరిగే నేషనల్ పోలీస్ డ్యూటీ మీట్ లో మెరుగైన ప్రదర్శన చూపి రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావాలని అన్నారు

## వేములవాడలో అడ్వాన్సుడ్ స్టూడియో ప్రారంభం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** హైదరాబాద్ తరహాలో వేములవాడలో అడ్వాన్స్ స్టూడియో ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమని వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్ లో మ్యాడ్ ఫోటోగ్రఫీ ఇట్స్ ఏ న్యూ బిగినింగ్ స్టూడియో ను సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులతో కలిసి శేషాద్రిని రెడ్డి స్టూడియోను సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ హైదరాబాదు లాంటి పట్టణాల్లో ఉండే అడ్వాన్స్ ఫోటోగ్రఫీ పరికరాలతో వేములవాడలో ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. అలాగే ప్రస్తుతం ట్రెండింగ్ లో ఉన్న ఫాడ్కస్ట్, ఇంటర్వ్యూస్, కూడా ఈ స్టూడియోలో నిర్వహించేందుకు వీలు కల్పించడం వల్ల సృజనాత్మకత ఉన్న యువతకిది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. పట్టణ ప్రజలకు ఎక్కడికో వెళ్ళకుండా వేములవాడ పట్టణంలోని అన్ని అంగులతో స్టూడియో అందుబాటులోకి తీసుకువచ్చారని నిర్వాహకులను ఏఎస్పి శేషాద్రిని రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు క్లాస్మేట్స్ అయినా ఇఖర్పాషా, అరవింద్, నితిన్, సునీల్ తో పాటు తాహెర్ పాషా, నారాయణరెడ్డి, ఆనంద రెడ్డి, లాయక్ పాషా తదితరులు పాల్గొన్నారు



## ప్రజాపాలన చూసి బి.ఆర్.ఎస్ నేతలకు కండ్ల మంట.

### మీరు పది సంవత్సరాలు చేసిన అభివృద్ధి, 18 నెలలలో మేము చేసిన అభివృద్ధిపై రాజన్న ఆలయ వద్ద చర్చకు సిద్ధమా?

### అధికారం కోల్పోయాక బిఆర్ఎస్ చోటమోటా నాయకులకు మతిభ్రమించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు.

### బి ఆర్ ఎస్ నాయకుల వ్యాఖ్యలు ఖండిస్తూ కాంగ్రెస్ నేతల మీడియా సమావేశం.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** శనివారం రోజున నిరుపేదల పెన్నిధి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సొంత ఇల్లు లేని నిరుపేదలకు 144 మందికి ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేస్తే బి ఆర్ఎస్ నాయకులకు కండ్లు మండుతున్నట్లు అనిపిస్తుంది అన్నారు. శనివారం రోజున బి ఆర్ఎస్ నాయకులు మాట్లాడిన మాటలను కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. బిఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలని, ఇష్టం వచ్చినట్లు మాట్లాడదామంటే చూస్తూ ఊరుకునే వారు ఎవరూ లేరని ఘాటుగా హెచ్చరించారు. శనివారం రోజున మొదటి విడతలో భాగంగా 144 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు అందజేయడం జరిగిందని, రెండవ విడతలో 600 పై చిలుకు, మూడవ విడతలో మిగతా లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.

వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో వివిధ దరఖాస్తులను పరిశీలిస్తే సుమారు 2000 మంది పైచిలుకు లబ్ధిదారులకు ఇల్లు లేవని తెలిసిందని పేర్కొన్నారు. అందరికీ తప్పకుండా ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలలో బి ఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఇల్లు ఇచ్చి ఉంటే నేడు ఇంతమంది లబ్ధిదారులు ఉండేవారు కాదు కదా అని వారన్నారు. పార్టీలకు అతీతంగా శనివారం రోజున పట్టాలు అందజేయడం జరిగిందని, నిరుపేదలకు ఇల్లు లేని వారికి అడుగుజాగా లేని వారికి పట్టాలు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాలలో ప్రతి పథకంలో మీరు ఎంత దోచుకున్నారు ప్రజలకు తెలియదా అని వారు పేర్కొన్నారు. దళిత బంధు, బీసీ బంద్ పేరుతో దోచుకుని సగం సగం పైసలు పంచుకున్న మాట వాస్తవం కాదా అని వారు విమర్శించారు. బి ఆర్ఎస్ వారు మాట్లాడిన మాటలు నిన్నటి రోజు ఇండ్లు తీసుకునే లబ్ధిదారులు వింటే వీళ్ళని వారే ఉరికించుకుంటూ కొడతారని పేర్కొన్నారు. మీరు 10 సంవత్సరాల చేసిన అభివృద్ధి మేము 18 నెలలు చేసిన అభివృద్ధిపై రాజన్న ఆలయం వద్ద చర్చకు సిద్ధమా అని కాంగ్రెస్ శ్రేణులు, బి ఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరారు.

మా ఎమ్మెల్యే కాలికి బట్ట కట్టుకొని నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని తిరిగి అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూస్తూ ఊరుకోలేక కళ్ళు మండి కడుపు ఉడికి కేవలం వాళ్ళ ఉనికి కోసమే మాట్లాడుతున్నారని పేర్కొన్నారు.

బి ఆర్ఎస్ అధికారం కోల్పోయిన బాధలో ఉనికిని కోల్పోయి మతిభ్రమించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ ప్రజలు పట్టించుకోవడంలేదని వాట్సాప్ లో ఉండే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గత పది సంవత్సరాలలో లబ్ధిదారులు చెప్పులు అరిగేలా తిరిగినా కానీ ఒక్క ఇల్లు కట్టించిన దాఖలాలు లేవు అని వారు పేర్కొన్నారు.

అగ్రవర్ణాల పాదాల కింద నలిగిన వేములవాడ నియోజకవర్గాన్ని మా నాయకుడి ఇప్పుడిప్పుడే అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నాడని తెలిపారు.

బి ఆర్ఎస్ నాయకులు కావాలని అభివృద్ధికి మోకాలు అడ్డం పెడుతున్నారు అన్నారు. బి ఆర్ఎస్ నాయకులు కావాలనే అభివృద్ధికి మోకాళ్లు అడ్డం పెడుతున్నారని, మొన్న గుడి వెడల్పు చేస్తే అదే తంతు, రోడ్డు విస్తరణ చేస్తే అదే తంతు, బ్రిడ్జి నిర్మాణాలకు చేస్తే అదే తంతు, కేవలం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవాలని ఎజెండగా బీఆర్ఎస్ వారు ముందుకు పోతున్నారన్నరు. 10 సంవత్సరాలు అధికారంలో ఉండి కనీసం 10 మందికి కూడా ఇండ్లు ఇవ్వలేని నీచమైన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అన్నారు. గత పాలకులు ఎమ్మెల్యే పదవిని తమ హోదాకు చిహ్నంగా వాడుకున్నారు తప్ప మన ప్రాంతంపై ఇష్టంతో అభివృద్ధి చేయాలని ఏమాత్రం కాదు అన్నారు. మా నాయకుడు 150 కోట్లతో వేములవాడ రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాడు అని పేర్కొన్నారు. 47 కోట్ల రోడ్డు వెడల్పు పనులు చేపట్టడం జరిగిందని, రోడ్డు వెడల్పులో భాగంగా కూల్చివేసిన మట్టి తీయడానికి 22 లక్షలతో టెండర్ ప్రక్రియ పూర్తవుతుందని వారు పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో పిల్లర్లు వేసి వదిలేశారు కానీ ఎందుకు ఇల్లు నిర్మాణాన్ని పూర్తి చేయలేకపోయారు ఇది కాదా మీ అసమర్థతకు నిదర్శనం అని పేర్కొన్నారు. వెనకబడిన వేములవాడను ముందుకు తీసుకు వెళుతున్న క్రమంలో ఇది చూసి ఓర్వలేకే కొందరు చోట ముఠా నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని వారు పేర్కొన్నారు. మీరు అభివృద్ధి చేయలేదు కాబట్టి మీ నాయకుడిని జర్మనీకి పంపారు. ఒక బీసీ నాయకుడు అనునిత్యం ప్రజల్లో ఉండి ప్రజాసేవ చేస్తే చూస్తూ ఓర్వలేక విమర్శలు చేస్తున్నారన్నారు. స్థానికుడైన మా నాయకుడు ప్రతిరోజు ప్రజల మధ్య ఉంటున్నారు అన్నారు.

గతంలో కేటీఆర్ ఇతర మంత్రులు వస్తే ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేసి జైల్లో వేశారు. కానీ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి, మంత్రులు ఎన్నిసార్లు వచ్చినా ఒక్క నాయకుడైన అక్రమంగా అరెస్టు చేసామా అని వారు ఎద్దేవా చేశారు. మీకు ఏమైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యేకు ఎక్కడైనా చెప్పుకొనే వెసులుబాటు ప్రజా ప్రభుత్వంలో ఉంది అన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, నాయకులు కూరగాయల కొమరయ్య, బింగి మహేష్, తూము మధు, పుల్కం రాజు, ఇప్పపూల అజయ్, నామాల లక్ష్మీరాజ్యం, కట్కూరి శ్రీనివాస్, నాగుల విష్ణు, అన్నారం శ్రీనివాస్, వంగల శ్రీనివాస్, సిరిగిరి శ్రీకాంత్, కోయల్ కార్ మస్తాన్, కొలకాని రాజు, కొక్కుల బాలకృష్ణ, అక్కనపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ పాలసీతో తెలంగాణ సర్కార్

హైదరాబాద్, ఆగస్టు 4, పాత క్రీడావిధానాన్ని సమూలంగా మార్చి.. సరికొత్త స్పోర్ట్స్ పాలసీతో దూసుకెళ్తోంది రేవంత్ సర్కార్.. హైదరాబాద్ ఊఎఅఅ వేదికగా జరిగిన తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్ ఫస్ట్ ఎడిషన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నూతన క్రీడా విధానం ఆవిష్కృతమైంది. ఒలింపిక్ పతకాలే మన పాలసీ లక్ష్యమని, ఆ విధంగా తెలంగాణ సర్కార్ దేశానికే ఆదర్శంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. యువత క్రీడామైదానాల్లో లేకపోవడంతో దేశం చాలా నష్టపోతోందన్నారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి స్టేడియమ్‌ను ప్రస్తావించారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రొసిడింగ్ కాపీల పంపిణీ



**సంగారెడ్డి నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు04 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా: సదాశివపేట/** పట్టణంలోని 18వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది,ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ మునిపల్లి సత్యనారాయణ మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి ఆదేశాలమేరకు మరియు తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఛైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి సూచన మేరకు వార్డుకి సంబంధించిన 10 మంది లబ్దిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందించడం జరిగిందన్నారు,ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు బిట్ల ప్రేమ్ కుమార్,సాబేర్,వసీం,శజ్జి,కళావతి,వార్డు ఆఫీసర్ నిఖిల్ మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సింగూరు ప్రాజెక్టుకు జలకళ

## నాడు వెలవెల నేడు కలకల

## వానాకాలం సాగుకు భరోసా

## త్రాగునీటికి కొరత లేదు




జలకళ సంతరించుకున్న సింగూరు ప్రాజెక్టు

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 04 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** ఉమ్మడి మెదక్ జిల్లాలోని అతిపెద్ద ప్రాజెక్టు అయినా సింగూరు ప్రాజెక్టు, ప్రస్తుతం నిండుకుండలా నీటితో కళకళలాడుతుంది, సింగూరు ప్రాజెక్టుపై రైతులు పెట్టుకున్న ఆశలకు జీవం పోసినట్లు, ప్రాజెక్టుకు మళ్ళీ జలకళ సంతరించుకుంది, గత నాలుగు రోజుల నుండి కురిసిన భారీ వర్షాలకు, ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది, ప్రస్తుతం ఇన్ ఫ్లో 2484, క్యూసెక్కులు నీరు కాగా, ఔట్ ఫ్లో 633, క్యూసెక్కులుగా కొనసాగుతుంది, ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం29.917, కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో నీటి నిలువ 20.626, టీఎంసీల వరకు నీటి నిలువ ఉంది.. సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం, సింగూర్ వద్ద,ఈ సింగూర్ ప్రాజెక్టు 29.917, టీఎంసీల నిటి సామర్థ్యంతో నిర్మించిన, ఈ ప్రాజెక్టులో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులోకి 2, టీఎంసీల వరుద నీరు వచ్చి చేరగా, వరద ప్రవాహం గతంలో కంటే తగ్గినప్పటికీ, మరో రెండు టీఎంసీల వరకు నీరు వచ్చి చేరే అవకాశం ఉందని, అధికారులు అంచనా వేస్తున్నారు, ప్రస్తుతం ప్రాజెక్టులో 20.626, టీఎంసీల నీటి నిలువ ఉండగా, కొనసాగుతున్న వరదతో 21, టిఎంసిల వరకు నీరు చేరుకునే అవకాశం కనిపిస్తుంది, గతంలో సింగూరు ప్రాజెక్టులో నీటి కొరత కారణంగా, త్రాగునీటి అవసరాలు తీర్చుకోలేక, గతంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు, సింగూరు ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 29.917. టీఎంసీలు కాగా, అయితే ప్రాజెక్టులో, 16,టీఎంసీలు దాటితేనే, సాగుకు దిగువ ప్రాంతాలకు నీటిని వదలాల్సి ఉంది, సింగూరు ప్రాజెక్టు నుంచి ప్రతి ఏడాదికి, వనదుర్గా (ఘనపూర్ ) ప్రాజెక్టుకు 4.06, టీఎంసీలు, నిజాంసాగర్ కు,8.35, టీఎంసీలు,2, టీఎంసీలు, అందోల్,పుల్కల్, మునిపల్లి, సదాశివపేట, మండలాల పరిధిలోని,150,చెరువులు, 48,ఎకరాల సాగుకు రెండు పర్యాయాలు, నీటిని వదలాలన్నా నిబంధన ఉంది,16,టీఎంసీల లోపు ప్రాజెక్టులో నీటి నిల్వ ఉన్నట్లయితే, త్రాగు నీటికి మాత్రమే వాడాలని ప్రభుత్వం ఖచ్చితమైన నిబంధన ఉండడంతో, ప్రస్తుతం త్రాగునీటికి డోకా ఉండదనె చెప్పవచ్చు, ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు , ఇలాగే కొనసాగితే మరో నెల రోజుల్లో, పూర్తిస్థాయిలో ప్రాజెక్టులోకి, మరింత వరదలు వచ్చే అవకాశం కనిపిస్తుందని ప్రాజెక్ట్ అధికారులు, తెలియజేశారు....

# విద్యార్థినిల చదువులకు గిఫ్ట్ ఏ స్మైల్ సహాకారం




ICICI Bank
Pay Sri Varsita Educational Trust
Rupees Thirty one thousands
₹ 31,000/-
A/c No. 728605000677
FOR BGR PROJECTS
PROPRIETOR

**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 4 ఆగస్టు 2025**భారత రాష్ట్ర సమితి పార్టీ కార్య నిర్వహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు పుట్టిన రోజున తలపెట్టిన గిఫ్ట్ ఏ స్మైల్ పిలుపు మేరకు, వారి ప్రేరణతో వీ ఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు ఉపాధ్యక్షుడు, బి.ఆర్.ఎస్ మణికొండ పార్టీ ముఖ్య సలహాదారుడు బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి ఆర్థిక సహకారంతో గత ఏడాది మాదిరి శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్ మీడియోట్ ప్రథమ సంవత్సరంలో 470 మార్కులకు గాను 462 సాధించిన విద్యార్థిని పలివేల చక్రికకు మరియు 439 మార్కులు సాధించిన పూజాసింగ్ ల యొక్క రెండవ సంవత్సరం విద్యకు గాను ప్రోత్సాహకరంగా కళాశాల పాక్షిక ఫీజు చెల్లింపును సోమవారం రోజున బ్యాంకు చెక్ ద్వారా రాష్ట్ర పార్టీ యువ నాయకుడు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లొల్ల కార్తీక్ రెడ్డి అమృత హస్తాలతో అందజేయడం జరిగినదనీ వీ ఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు తెలియ చేశారు, ఇట్టి శుభకర కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ మునిసిపాలిటీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళతో పాటు ట్రస్టు సభ్యురాలు సుమ నళిని, బి.ఆర్.ఎస్ పార్టీ మణికొండ స్థానిక నాయకులు గుట్టమీది నరేందర్, రామసుబ్బారెడ్డి, ఆరిఫ్ మహమ్మద్, మహేశ్వరం సుమన్, శేఖర్, విద్యార్థినిల తండ్రులు పి.అర్జున్ మరియు మనోజ్ సింగ్ తది తరులు పాల్గొన్నారు.

# పరేడ్ లతో సెక్యూరిటీ గార్డులను ఇబ్బందులకు గురి చేయద్దు

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్టు 4** మంచిర్యాల జిల్లా మందమర్రి డివిజన్ పరిధిలో పనిచేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు నెలకు 6 పరేడేలు చేయాలని, లేకుంటే డ్యూటిలకు అధికారులు ఆపమనడం సరైన పద్ధతి కాదని పరేడేలు చేసే కార్మికులకు పరేడే అలవెన్స్ చెల్లించాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం మందమర్రి సింగరేణి గ్రౌండ్ లో ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల పరేడ్ అనంతరం వారిని కలిసి మాట్లాడారు.

సింగరేణి యాజమాన్యం ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల టెండర్ లో పరేడ్ చేయించాలనే నిబంధనే లేదన్నారు. సెక్యూరిటీ గార్డులకు కనీస పరేడ్ అవగాహన ఖచ్చితంగా ఉండాలన్నారు. అదే పర్మినెంటు సెక్యూరిటీ గార్డులు పరేడ్ చేస్తే వారికి అలవెన్సులు యాజమాన్యం చెల్లిస్తుందన్నారు. కానీ ఎస్ అండ్ పీసీ ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు మాత్రం ఒక్క రూపాయి కూడా చెల్లించకపోవడం దుర్మార్గమన్నారు. యాజమాన్యం పరేడే అలవెన్సులు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం కోరుతుందన్నారు. ఖచ్చితంగా నెలకు 6 పరేడేలు చేయకపోతే డ్యూటిలు ఆపుతు వారి కడుపుకొట్టే పని చేయడం సరైన పద్ధతి కాదన్నారు. సెక్యూరిటీ గార్డులు డ్యూటిలు చేస్తు మళ్లీ పరేడ్ చేయడం వలన మానసికంగా, శారీరకంగా చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాబట్టి అధికారులు సానుకూలంగా స్పందించి ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం కోరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

# పాముకాటుతో విద్యార్థిని మృతి

## ఇంట్లోకి వచ్చిన నాగుపాము

## ఇందిరానగర్ కాలనీకి చెందిన పిట్ల నవ్య మృతి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 04 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** జోగిపేట మున్సిపల్ పట్టణంలోని, ఇందిరానగర్ కాలనీకి చెందిన, పిట్ల నవ్య, అనే బాలిక పాము కాటుకు గురై మృతి చెందిన సంఘటన జోగిపేట పట్టణంలో చోటు చేసుకుంది, వివరాల్లోకి వెళితే మాజీ కౌన్సిలర్, పిట్ల లక్ష్మణ్, సోదరుడైన పిట్ల శ్రీనివాస్,కు ఒక కొడుకు కూతురు ఉన్నారు, పట్టణంలోని కృష్ణవేణి పాఠశాలలో 6.వ, తరగతి చదువుతున్న, పిట్ల నవ్య 10,సం, ఆదివారం పాము కాటుకు గురై మృతి చెందింది, మధ్యాహ్నం 3, గంటల సమయంలో నవ్వకు ఇంట్లో పాము కాటు వేయగా, వెంటనే జోగిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు, ఆసుపత్రిలో బాలికను పరీక్షించి, వెంటనే యాంటీ స్నేక్ వినమ్ ఇంజక్షన్ ఇచ్చారు, బాలిక పరిస్థితి మరింత విషమంగానే ఉండడంతో, సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, ఆసుపత్రికి చేరుకున్న 10, నిమిషాల్లోనే బాలిక మృతి చెందినట్లు, అక్కడి వైద్యులు తెలిపారు, బాలిక నవ్య,కు నాగుపాము కాటు వేసినట్లు స్థానికులు చెబుతున్నారు, పాముకాటుతో పిట్ల నవ్య, మృతిచెందడంతో ఇందిరానగర్ కాలనీలో విషాల ఛాయలు అమ్ముకున్నాయి, ప్రతిరోజు తోటి స్నేహితులతో సరదాగా ఆడుకునే చిన్నారి బాలిక నవ్య, అకస్మాత్తుగా పాముకాటుతో మృతి చెందడంతో, స్థానికులు, ఆమె స్నేహితులు కన్నీరు మున్నీరయ్యారు, కుటుంబ సభ్యుల బంధువుల రోదనలు మిన్నంటాయి

# ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ నియామకం

## -భీమారం మండల అధ్యక్షుడుగా మంతెన సమ్మయ్య



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 4** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం భీమారం మండలం కమిటీని నియామకం చేసినట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నెరువట్ల రాజలింగు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో సమావేశం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు బొంకురి మధు లు హాజరై నూతన కమిటి సభ్యులకు నియామక పత్రాలను అందించారు. భీమారం మండలం అధ్యక్షుడిగా మంతెన సమ్మయ్య, ఉపాధ్యక్షులుగా ఆవిడపు సురేష్, గాలిపెల్లి నాగభూషణ్, ప్రధాన కార్యదర్శిగా దుర్గం తిరుపతి, ప్రచార కార్యదర్శిగా కుమ్రే సాగర్, సహాయ కార్యదర్శిగా దాసరి నరేందర్ కోశాధికారిగా పోతం సమ్మయ్య కార్యవర్గ సభ్యులుగా ధరావత్ శంకర్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు బొంకూరు మధు మాట్లాడుతూ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం 18 రాష్ట్రాలలో పనిచేస్తుందని అంబేద్కర్ భావజాలాన్ని గ్రామ గ్రామాన చేర్చేందుకు మండల కమిటీలను వేస్తున్నట్లు తెలిపారు. భీమారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యత కోసం సంఘం కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు ఆసంపెల్లి శ్రీనివాస్, కొల్లూరి రవికుమార్, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ నాయకులు పానుగంటి రాజలింగు, జిల్లా నాయకులు జాడి నరేష్, మద్దెల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య సమన్వయకర్తలు

## నూతన కమిటీఎన్నికల కార్యక్రమంలో మల్లిబాబు యాదవ్, బానోత్ వెంకన్న



**ఇల్లందు ప్రతినిధి ఆగస్టు 4 (ప్రజాబలం)** ఇల్లందు నియోజకవర్గం ప్రజలకు ప్రభుత్వానికి మధ్య నిక్కచ్చితమైన సమన్వయకర్తలుగా రేషన్ డీలర్లు చిత్తశుద్ధితో వ్యవహరించాలని, కామేపల్లి మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ డీలర్లను ఉద్దేశించి తెలిపారు కామేపల్లి మండలం రేషన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా కొత్త లింగాల క్రాస్ రోడ్ లోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో బానోతు నరసింహ నాయక్ అధ్యక్షతన జరిగింది. జిల్లా అధ్యక్షులు భానోత్ వెంకన్న, ప్రధాన కార్యదర్శి షేక్ జానీ మియా, వర్కింగ్ ప్రెసిడెంట్ దొంద దుర్గయ్య సమక్షంలో కామేపల్లి మండల రేషన్ డీలర్ల నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. గౌరవ అధ్యక్షులుగా భూక్యా శంకర్, అధ్యక్షులుగా భూక్యాకుమార్, ప్రధాన కార్యదర్శి కిన్నెర రవి ఎన్నుకోబడ్డారు. తదనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రేషన్ డీలర్ల పరిస్థితి దుర్భరంగా ఉండేదని, వచ్చే అంతంత మాత్రం కమిషన్లతో ప్రజలకు ఇచ్చే పంపిణీ కష్టంగా ఉండేదని, కానీ ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటి పరిస్థితి లేదని, దానికి తోడు గత పది సంవత్సరముల నుండి ఇవ్వని రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఇప్పుడు దాదాపు పది లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని, గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల అవినీతి వలన కాంగ్రెస్ ప్రభుత్వం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమం కొరకు, పేదల ఆర్థిక స్థితి మెరుగు పడటానికి ఇలాంటి సాహసమైన నిర్ణయం తీసుకుందని,ఈ ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దక్కిందని, ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి మరియు నేడురేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రమే రేషన్ కార్డులు జారీ చేసిందని తెలిపారు.



ఇకపోతే రేషన్ కార్డులు ప్రతి కుటుంబానికి ఒక ఆత్మ గౌరవం లాంటిదని, దీనివలన ఆ కుటుంబానికి ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, ఇందిరమ్మ ఇల్లు, 500 రూపాయలకే గ్యాస్ లాంటి బహుళ ప్రయోజనాలు అందే అవకాశం ఉందని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన రేషన్ డీలర్ల హామీలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులుగా మూడు వినయ్, సహాయ కార్యదర్శిగా కత్తి ప్రవీణ్, కోశాధికారిగా బానోతు నరసింహ నాయక్, కమిటీ సభ్యులుగా అజ్మీర ద్రౌపది అజ్మీర రవీందర్ గా ఎన్నుకోబడ్డారు. తదనంతరం నూతనంగా ఎన్నిక కాబడిన కమిటీని సత్కరించుకున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కుమార దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 04 :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించే విధంగా సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య,మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు ప్రజలు మున్సిపాలిటీ లోని 2వ వార్డులో గల ప్రభుత్వ స్థలాన్ని కబ్జా కాకుండా కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి సమీకృత కూరగాయల మార్కెట్లో లక్కీ డ్రా పద్ధతి ద్వారా ఎంపికైన దుకాణ లబ్దిదారులు తమ దరఖాస్తులో లక్కీ డ్రా ద్వారా ఎంపికైన లబ్దిదారులకు అలాట్మెంట్ లెటర్ ఇచ్చి షాపు లీజు అగ్రిమెంట్ చేయాలని కోరారు. విద్యార్థి జన సమితి ప్రతినిధి బచ్చలి ప్రవీణ్ కుమార్ తన దరఖాస్తులో మందమర్రి మండలం పొన్నారం గ్రామంలోని వసతి గృహాన్ని అందుబాటులోకి తెచ్చి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. హాజీపూర్ మండలం గుడిపేట,ఆర్ %ు% ఆర్ కాలనీవాసులు ఎల్లంపల్లి ప్రాజెక్టులో ముంపుకు గురైన వారికి పునరావాసంలో భాగంగా గ్రామ అభివృద్ధి కొరకు కేటాయించిన భూమిని కొందరు అక్రమంగా ఆక్రమిస్తున్నారని,ప్రజా ప్రయోజనార్థం కేటాయించబడిన భూమిని కాపాడాలని కోరారు. జైపూర్ మండల కేంద్రానికి చెందిన సహెరాబాను తనకు ఇంటి స్థలం ఉందని ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపచేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం సబ్బెపెల్లి గ్రామానికి చెందిన గెడ మారు,తన కుటుంబ సభ్యులు గ్రామ శివారులో గల తమ భూమిలో తాతల నుండి సాగు చేసుకుంటున్నామని, ఇప్పుడు కొందరు తమను భూమిలోకి రానివ్వకుండా అడ్డుకుని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని,ఈ విషయమై విచారించి తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.చెన్నూరు పట్టణంలోని కుమ్మరిబొగుడ ప్రాంతానికి చెందిన సర్వర్ ఉన్నిసాబేగం తనకు రావలసిన వితంతు పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమిని మండలం సికినం గ్రామానికి చెందిన గాదె పోశక్క తనకు గల భూమి పట్టా పాస్ పుస్తకంలో తక్కువ విస్తీర్ణం నమోదు అయిందని, మిగిలిన భూమి వేరే వారి పేరిట నమోదు అయిందని,ఈ పొరపాటున సవరించి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.జైపూర్ మండలం షెట్పెల్లి గ్రామానికి చెందిన చింతల అర్జయ్య గ్రామ శివారులో తనకు గల భూమిలో కొందరు దౌర్జన్యంగా చొరబడి భూమిని దున్నారని,ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండల కేంద్రానికి చెందిన కొరివి కత్తెరసాల తాను మరో ఇద్దరితో కలిసి భూమి కొనుగోలు చేశానని, వారిలో ఒకరు చనిపోవడంతో మొత్తం భూమిని తమకు తెలియకుండా విక్రయించారని,ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నెపల్లి గ్రామంలో కుక్కలు,కోతులు సమస్యలపై పంచాయతీ కార్యదర్శి వినతి పత్రం




**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఆగస్టు 04 :** మంచిర్యాల జిల్లాలోని కన్నెపల్లి గ్రామంలో కుక్కలు,కోతుల సమస్య మీద భారతీయ జనతా పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ..కన్నెపల్లి గ్రామంలో కుక్కలు,కోతులు సమస్యలపై పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశాము.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బందెల రవి,సీనియర్ గడికొప్పుల సురేందర్,ముత్తె మల్లేష్, గ్రామంలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య సేవలు ప్రజలు వినియోగించుకోవాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 04 :** ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక,ప్రాథమికఆరోగ్య కేంద్రాలలో వైద్యులు,సిబ్బందిని నియమించి అవసరమైన మందులను అందుబాటులో ఉంచి అందిస్తున్న మెరుగైన

వైద్య సేవలు ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం జిల్లాలోని నస్పూర్ మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వార్డులు,మందుల నిల్వలు,రిజిస్టర్లు, పరిసరాలను,పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు,అందించాలని,వర్షాకాలం అయినందున అంటువ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకుఅవగాహన కల్పించాలని,అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వార్డులు,ఆసుపత్రి పరిసరాలనుపరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.వైద్యులు, సిబ్బంది విధులలో సమయపాలన పాటించాలని,ఎల్లవేళలా అందుబాటులోఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు.నస్పూర్ మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం, మంచిర్యాల పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలను సందర్శించి వంటశాల,మూత్రశాలలు,తరగతి గదులు,హాజరు పట్టికలు,పరిసరాలను పరిశీలించారు.ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ,అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యాబోధన అందిస్తుందని తెలిపారు.

విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారం,శుద్ధమైన త్రాగునీటిని,అందించాలని,విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆహారం తయారీ సమయంలో తాజా

కూరగాయలు,నాణ్యమైన నిత్యావసర సరుకులు వినియోగించుకోవాలని తెలిపారు.వర్షాకాలం అయినందున వ్యక్తిగత

పరిశుభ్రత,పరిసరాల శుభ్రత ఎంతో అవసరమని, విద్యార్థులు ఆహారం,త్రాగునీరు తీసుకునే ముందు తప్పనిసరిగా చేతులు,శుభ్రపరుచుకోవాలని తెలిపారు.10వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వివిధ సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి వారి పఠనా సామర్థ్యాలను తెలుసుకున్నారు.మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు పాఠ్యంశాలు బోధించి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణ స్థాయి నుండి అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 04 :** జిల్లాలో గ్రామీణ స్థాయి నుండి ప్రజా సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేసే విధంగా అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్,జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి,జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు లతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,ఎ.పి.ఓ.లు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, సాంకేతిక సహాయకులతో నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ (ఎన్.ఎం.ఎం.ఎస్.) నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలోని గ్రామీణ స్థాయి నుండి అభివృద్ధి కార్యక్రమాలను ప్రణాళికబద్ధంగా చేపట్టి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎన్.ఎం.ఎం.ఎస్. నిర్వహణలో భాగంగా సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని, ఫొటోలు అప్లోడింగ్,జియో ట్యాగింగ్ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పరిధిలో పరిమితి ఉన్న మేరకు మురుగు కాలువల నిర్మాణం, ఇంకుడు గుంతల ఏర్పాటు, మొక్కల పెంపకంలో ఉద్యాన మొక్కల అభివృద్ధిపై దృష్టి సారించాలని,పత్తి పంట సాగులో అంతర పంటగా మునగ సాగు చేసే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని,ఇందులో భాగంగా మండలానికి ముగ్గురు/నలుగురు రైతులను ఎంపిక చేసి పైలెట్ ప్రాజెక్టు క్రింద సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయాలు,అంగన్వాడీ కేంద్రాల సొంత భవనాలు ఉండే విధంగా భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు.మండల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల నిర్వహణకు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని,నాటిన మొక్కల సంరక్షణ, నీటి సరఫరా సంబంధిత బిల్లులు సమర్పించాలని, సామాజిక ఇంకుడు గుంతల ఏర్పాటును అభివృద్ధి చేయాలని తెలిపారు.విద్యా రంగ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ప్రహరీగోడ నిర్మాణాలను దాదాపుగా పూర్తయ్యాయని, వంటశాల,మూత్రశాలలు లేని పాఠశాలలను గుర్తించి పనులను చేపట్టాలని, బాలురు,బాలికల మూత్రశాలలు వేరువేరుగా ఉండాలని,ప్రభుత్వ పాఠశాలలలో అన్ని సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పురుగులు నివారణకు100 శాతం మందుల పంపిణీచేయాలి

## ఆరోగ్య భద్రత కోసం జిల్లాలో ఆల్బెండజోల్ మోతాదు తప్పనిసరి.

## జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్.




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 04(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/**జాతీయ నులి పురుగులు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ అధ్యక్షత వివిధ శాఖల అధికారులతో జిల్లా టాస్క్ ఫోర్స్ సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భముగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ జాతీయ నులి పురుగులు నివారణ దినోత్సవం ఆగస్టు 11న,మాప్-అప్ డే ఆగస్టు 18న నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల మధ్య వయసు కలిగిన 406494 మంది పిల్లలకు ఆల్బెండజోల్ 400 మి.గ్రా మాత్రలు పంపిణీ చేయాల్సి ఉందని పేర్కొన్నారు. 1-2 ఏళ్ల పిల్లలకు సగం మాత్ర, 2-3 ఏళ్ల వారికి పొడి చేసి ఒక మాత్ర, 3 సంవత్సరాలు పైబడిన వారికి ఒక మాత్ర నేరుగా మింగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పిల్లవాడికీ పాఠశాలలలో,అంగన్వాడి కేంద్రాలలో టీచర్ల సమక్షంలో మాత్రలు మింగేలా చూడాలని అధికారులకు సూచించారు,ఖాళీ కడుపుతో కాకుండా, భోజనం చేసిన తర్వాత మాత్రలు మింగించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 108,104 అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు . అన్ని లైన్ డిపార్ట్మెంట్లు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఇంచార్జి జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ నాగనిర్మల, ఇమ్మునైజేషన్ ఇంచార్జి అధికారి డా. శశాంక్, డిప్యూటీ డీఎంహెచ్ఓలు, ప్రోగ్రాం అధికారులతో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఢీల్లీకీ బయలు దేరిన గోషామహల్ కాంగ్రెస్ నాయకులు








**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:**జాతీయ కాంగ్రెస్ నాయకులు పార్లమెంట్ లో ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ఆదేశంతో తెలంగాణాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంటింటికి నిష్పక్షపాతంగా సర్వే చేయించి. సర్వే ఆధారంగా అసెంబ్లీ లో తీర్మానం చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని పార్లమెంట్‌కు పంపిచడం జరిగినది.కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో బిల్లు పెట్టకుండా కుంటి సాకులు చేపుతూ జాప్యం చేస్తున్నది.ఇందుకుగాను తెలంగాణ రాష్ట్రం ఇన్‌చార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కూమార్ గౌడ్ నేతృత్వంలో ఈ నెల 5.6,7 తేదీలలో ఛలో ఢీల్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని 5.6,7 తేదీలలో ఛలో ఢీల్లీ కార్యక్రమానికి గోషామహల్ అసెంబ్లీ నియోజకవర్గంనుంచి చర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి సోమవారం తెలంగాణ రాష్ట్రం ఇన్‌చార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కూమార్ గౌడ్ లతో గోషామహల్ నియోజక వర్గం కాంగ్రెస్ నాయకులు రాంశెట్టి నరేందర్,నాగేష్,దాసరి రాజ్‌కూమార్ ,ఎస్.కె.అశోక్ ,రాంబాబు గౌడ్ ,రాధక్రిష్ణ , వెంకటేష్ ,సంతోష్‌గుప్తా ,ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఇన్‌చార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగినది.

## గ్రామీణ భారతదేశం జాతికి ఆత్మగా మిగిలిపోతుంది

### కృతకు చిహ్నం భారత్

### తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 04(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/భిన్నంలో ఏకత్వంతో పాటు ఐక్యతకు చిహ్నం భారత్ అని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు,గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని రాజకీయ శాస్త్ర (ప్రొలిటికల్ సైన్స్) విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల 'సర్దార్ వల్లభాయ్ పటేల్, రైతులు చంపారన్ నుంచి చిత్రకూట్ వరకు జాతీయ చర్చాగోష్ఠిని సోమవారం ఆయన జ్యోతి ప్రజ్వలనలతో లాంఛనంగా ప్రారంభించారు,మహాత్మా గాంధీకి విగ్రహానికి పూలుచల్లి నివాళులు అర్పించి, ఆ తరువాత పోలీసుల నుంచి గౌరవ వందనం (గార్డ్ ఆఫ్ హానర్) స్వీకరించారు,భారతీయ సామాజిక శాస్త్ర పరిశోధనా మండలి (ఐసీఎస్ఎస్ఆర్) సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ స్వాతంత్ర్యం తరువాత 562 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడంలో సర్దార్ పటేల్ అద్భుతమైన పాత్రను వివరించారు,రైతు ఉద్యమాలకు పటేల్ చేసిన సేవలు అంతగా వెలుగులోకి రాలేదన్నారు.చారిత్రాత్మక వాత్రోలి సత్యాగ్రహం (1928)లో పటేల్ నాయకత్వాన్ని, రైతులు, భూమిలేని కార్మికుల సాధికారత కోసం సర్దార్ పటేల్ చేసిన కృషిని గవర్నర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు.గ్రామీణ భారతదేశం జాతికి ఆత్మగా మిగిలిపోతుందని చెప్పారు,రైతులు, జాతీయ ఐక్యత పట్ల పబేల్ దృక్పథంపై ఈ చర్చా గోష్ఠిలో విలువైన చర్చలకు దారితీస్తుందని గవర్నర్ విశ్వాసం వ్యక్తం చేశారు. మన జీవితాలను పేదలు, అణగారిన వర్గాలతో పంచుకోవడంలో ఆనందం ఉంది అని జిష్ణుదేవ్ వర్మ వ్యాఖ్యానించారు,అనంతరం స్టాట్యూ ఆఫ్ యూనిటీ' యొక్క విశిష్టతను గౌరవ అతిథి, గుజరాత్ ప్రభుత్వ ఇండెక్స్ – సి ఎగ్జిక్యూటివ్




డైరెక్టర్, ఐఏఎస్ అధికారి డాక్టర్ సంజయ్ జోషి వివరించారు.ఐక్యతా స్ఫూర్తిని పొందడం కోసం గుజరాత్ లో నెలకొల్పిన సర్దార్ పటేల్ స్మారక నివాళిని సందర్శించమని విద్యార్థులను జోషి ప్రోత్సహించారు. సామాజిక సమరస్థ మంచ్ జాతీయ కన్వీనర్ కె. శ్యామ్ ప్రసాద్ పటేల్ నాయకత్వం గురించి ప్రముఖంగా ప్రస్తావించడంతో పాటు, ఆయనపై రాజ్ మోహన్ గాంధీ రచించిన పుస్తక ప్రతులను వేదికపైనున్న ప్రముఖులకు బహూకరించారు,గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు స్వాగతోపన్యాసంలో అతిథులను సభకు పరిచయం చేయడంతో పాటు గీతం పురోగతిని సోదాహరణంగా వివరించారు,దేశవ్యాప్తంగా ఉన్న అనేక మంది ప్రముఖ పండితులు,ఆలోచనాపరులు ఈ రెండు రోజుల జాతీయ చర్చాగోష్ఠిలో పాల్గొంటున్నారు,వీరిలో గుజరాత్ లోని సర్దార్ పటేల్ విశ్వవిద్యాలయం చరిత్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వసంత్ కుమార్ ఆర్ పటేల్, తెలంగాణలోని ములుగులోని సమ్మక్క సారక్క గిరిజన కేంద్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.ఎల్. శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం ఇన్–గ్రార్జ్ రిజిస్ట్రార్ అండ్ డీన్ ప్రొఫెసర్ షీలా రెడ్డి, హైదరాబాద్ విశ్వవిద్యాలయం సోషియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ జి.నాగరాజుబీఅసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వంశీ కృష్ణారెడ్డి, ఐసీఎస్ఎస్ఆర్ దక్షిణ ప్రాంత డైరెక్టర్ ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డి: యూజీసీ మాజీ సభ్యుడు ప్రొఫెసర్ జి.గోపాల్ రెడ్డి తదితరులున్నారు

## పిజీ విద్యార్థిని ఆత్మహత్య

కామారెడ్డి బిక్కనూర్ తెలంగాణ యునివర్సిటీ సౌత్ క్యాంపస్ వసతి గృహంలోని గదిలో అశ్విని (24) అనే విద్యార్థిని చున్నితో ఉరివేసుకోని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలు తెలంగాణ యునివర్సిటీ సౌత్ క్యాంపస్ లో పిజి తెలుగు విభాగం 2 వ సంవత్సరం చదువుతుతోంది. విద్యార్థిని స్వస్థలం కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామం విద్యార్థిని మృతదేహం కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు అశ్విని ఆత్మహత్యకు గల కారణాలపై హాస్టల్లో పోలీసుల ఎంక్వైరీ, ప్రిన్సిపల్ తో సహా తోటి విద్యార్థులను విచారిస్తున్నారు.

## ఆగస్టు 15, స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష

### డిఆర్ఓ పద్మజరాణి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 04(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/**స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు చేయవలసిన ఏర్పాట్లపై జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) పద్మజ రాణి ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు,ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి ముందస్తు సన్నాహక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు,పతాక ఆవిష్కరణ, గౌరవ వందనం, సాంస్కృతిక కార్యక్రమాలు, మెడికల్ టీమ్,ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం,బహిరంగ మైదాన ఏర్పాట్లు తదితర అంశాలపై ఆమె సమీక్ష నిర్వహించారు,ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు ,రెవెన్యూ, పోలీస్, మున్సిపాలిటీ, విద్య, ఆరోగ్య, గ్రామీణాభివృద్ధి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు

## ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

### ప్రజావాణి కి 57 ఫిర్యాదులు.

### డిఆర్ఓ పద్మజ రాణి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 04(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/**ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికివచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా డిఆర్ఓ పద్మజ రాణి అధికారులకు ఆదేశించారు,సోమవారము ,జిల్లా కల్లెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 57 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు,జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను డిఆర్ఓ పద్మజ రాణి,నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి ,జడ్పీ సీఈఓ జానకి రెడ్డి , పి డి డి ఆర్ డి ఓ జ్యోతి లకు విన్నవిస్తూ వివిధ సమస్యలకు సంబందించి ఫిర్యాదు లు సమర్పించారు.ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు,ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు,ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు

## కవిత దీక్ష ఆరంభం

హైదరాబాద్ ఆగస్టు 4, బీసీలకు రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందాలంటూ తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కల్వకుంట్ల కవిత నేటి నుంచి నిరాహార దీక్ష ప్రారంభించనున్నారు. ఈ మేరకు పోలీసుల నుంచి అనుమతికి దరఖాస్తు చేసుకున్నారు. ఈరోజు నుంచి 5,6 తేదీల్లో నిరాహార దీక్ష చేస్తానని కవిత ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం తాను ఈ దీక్షను చేపడుతున్నానని కల్వకుంట్ల కవిత తెలిపారు. కవిత నిరాహార దీక్ష ఇందిరాపార్కు వద్ద ఉన్న ధర్నా చౌక్ వద్ద ఈ నిరాహార దీక్షను చేయడానికి కవిత అంతా సిద్ధం చేసుకున్నారు. . కల్వకుంట్ల కవితతో పాటు తెలంగాణ జాగృతికి చెందిన కొందరు నేతలు కూడా ఈ దీక్షకు దిగే అవకాశముంది. వారు మాత్రం రిలే నిరాహార దీక్షలు చేస్తారని, కవిత మాత్రం 72 గంటల పాటు దీక్ష చేస్తారని అంటున్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు కూడా అంబేద్కర్ విగ్రహ సాధన కోసం తాను దీక్ష చేశానని కల్వకుంట్ల కవిత చెబుతున్నారు. అయితే ఈ నిరాహారదీక్ష తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలోనే జరుగుతుండటంతో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు మాత్రం ఈ దీక్షకు దూరంగా ఉండనున్నారు. కల్వకుంట్ల కవిత దీక్షకు భారీగా తెలంగాణ జాగృతి కార్యకర్తలు హాజరయ్యే అవకాశముంది. అందుకే ఇందిరాపార్కు వద్ద భారీగా బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. పోలీసులు అనుమతి ఇవ్వకపోతే తెలంగాణ జాగృతి కార్యాలయంలోనే 72 గంటల పాటు కవిత దీక్షకు దిగే అవకాశముందని కూడా ఆమె సన్నిహితులు చెబుతున్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com